




# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## యువనేత విజయ ప్రయాణం



- సమస్యల వలయం దాటుకుని..చాకచక్యంగా
- మెగా డీఎస్సీ నుంచి టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ వరకూ..
- లోకేష్ సారథ్యంలో విప్లవాత్మక సంస్కరణలు
- విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం
- దేశంలోనే రాష్ట్రాన్ని నెం.1గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా అమలు
- రాష్ట్రంలో విద్యాసంస్కరణలపై కేంద్రమంత్రి ప్రశంసలు

*రాజకీయ ప్రత్యర్థుల దుష్ప్రచారం..అడ్డంకులను దాటుకుని యువనేత మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు ప్రశంసనీయం. సమర్థుడైన నాయకుడి ప్రతిభకు ఇది గీటురాయి. ముఖ్యంగా మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీ చేయడంలో అత్యంత చాకచక్యంగా వ్యవహరించారు. రాజకీయ ప్రత్యర్థులు కుట్రలతో కేసులు వేసినప్పటికీ పరిష్కరించి కేవలం 150 రోజుల వ్యవధిలోనే నిరుద్యోగుల కలలను సాకారం చేశారు.*



## ఎన్నో విజయాలు.. మరెన్నో మైలురాళ్లు

- సంక్షేమం, అభివృద్ధికి 2025 నాంది పలికింది
- విధ్వంసం నుంచి వికాసం వైపు గొప్ప మలుపు
- సంక్షోభాలను, సవాళ్లను అధిగమించి గొప్ప పురోగతి
- 2026 అందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలి
- సీఎం చంద్రబాబు నాయుడు
- ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా పేదల ఇళ్లల్లో సంతోషం నింపేందుకు ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచన..ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా ఇవ్వాల నేదే ప్రభుత్వ సంకల్పం..ఇది చక్కగా అమలు చేశారని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రభుత్వ అధికారు లకు, గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామ స్థాయి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులకు, రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## 4న భోగాపురం ఎయిర్‌పోర్టు ట్రయల్ రన్



- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కోటబొమ్మాళిలో అభివృద్ధి పనుల ప్రారంభం
- లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం

2

## పోలవరం ప్రాజెక్టు పనులు 87శాతం పూర్తి

- నిర్వాసితులకు ఏడాదిలోనే రూ.1894 కోట్లు విడుదల
- వారంలో వెలిగొండ పనులను సీఎం పరిశీలిస్తారు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

3



## పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఏపీ ప్రథమం



- సమాజంలో అంతరాలు తగ్గించేందుకే పీ4
- కూటమి ప్రభుత్వంలో గ్రామ స్థాయిలో అభివృద్ధి
- ప్రకాశం జిల్లాలో అద్దంకి విలీనంతో ప్రజలకు మేలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

2

## 8న ఏపీ క్యాబినెట్ భేటీ

- కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్
- చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు
- 6వ తేదీ లోపు సమర్పించాలని మెమో జారీ

2

## ప్రభుత్వాసుపత్రుల్లో సీనియర్ రెసిడెంట్లుగా 784 మంది స్పెషలిస్టులు

- ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌లో పీజీ వైద్యుల భర్తీ
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

3

## సంక్షేమాభివృద్ధిలో రికార్డులు సృష్టించాం

- సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం
- 2025కి మించి 2026లో చేసి చూపిస్తాం
- ఇది ట్రైలర్..కత్తులు దూస్తే తోలు తీస్తాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

4



## 18 నెలల్లోనే 90 శాతం హామీల అమలు

- ఇది ప్రజలు మెచ్చిన ప్రభుత్వం
- డబుల్ ఇంజిన్ సర్కార్ ఏంటో అర్థమైంది
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు

4

## తప్పుడు అప్పుల లెక్కలతో జగన్నాటకాలు

- రూ.1.19 లక్షల కోట్లను ఎక్కువ చేసి చెబుతున్నారు
- నీలిమీడియా కరపత్రిక సాక్షిలో అబద్ధపు ప్రచారం
- కాగ్ లెక్కలను పక్కన పెట్టి మరీ విషం చిమ్ముతున్నారు
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ విజయ్‌కుమార్

5

# 4న భోగాపురం ఎయిర్‌పోర్టు ట్రయల్ రన్

**వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**కోటబొమ్మాళిలో అభివృద్ధి పనుల ప్రారంభం**
**లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం**

కోటబొమ్మాళి/శ్రీకాకుళం(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలల కాలంలోనే అనూహ్య ప్రగతిని సాధించిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోటబొమ్మాళి మండలం ప్రకాశ్‌నగర్‌లో సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన ఆయన శ్రీకాకుళం నగరం ఆదివారంపేట చేరుకున్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి సామాజిక పింఛ న్ల పంపిణీ చేసి లబ్ధిదారులతో ఆయన ముచ్చటించారు. అనంత రం కంపోస్టు కాలనీలో కలిసి పింఛన్ల పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 4న భోగాపురం ఎయిర్‌పోర్టులో ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు తెలి పారు. ఆర్థికంగా అవరోధాలు ఉన్నా అధిగమించి జిల్లాకు నిధుల కేటాయింపులో ముఖ్యమంత్రి చొరవ చూపుతున్నారని తెలిపారు. గడిచిన 18 నెలలలో 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిది వెల్లడించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి, టెంపుల్ టూరిజంకు ప్రాధాన్యం ఇస్తూ సంబంధిత పనుల పర్యవేక్షణ చేస్తూ నిరంతరం శక్తివంచన లేకుండా సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ జిల్లా ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో చాటేందుకు ఏడు రోజుల పాటు రథసప్తమి వేడుకలకు శ్రీకారం దిద్దుతూ.. సంబంధిత పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన జీఓ ను సైతం విడుదల చేసి జిల్లాపై తనకున్న



మమకారాన్ని సీఎం చాటుకున్నారని తెలిపారు.

**కంపోస్టు కాలనీ..చంద్రన్న కాలనీగా నామకరణం**

ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశాం. జీఓ నెంబర్ 30 ప్రకారం.. శ్రీకాకుళం కంపోస్టు కాలనీ లో ఉంటున్న 171 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించామని తెలిపారు. స్థానికుల విజ్ఞాపన మేరకు శ్రీకాకుళం నగరంలో ఏళ్ల తరబడి చలామణిలో ఉన్న కంపోస్టు కాలనీ పేరును చంద్రన్న కాలనీగా మార్చామని తెలిపారు. డిసెంబర్ 31నే పింఛన్ ఇచ్చి కొత్త సంవత్సరంలో ఆనందం నింపినట్లు తెలిపారు. గత ప్రభుత్వం సాగించిన రాక్షస పాలనలో భూసర్వే పేరుతో దుర్మార్గ పాలన సాగించింది. అనాలోచిత నిర్ణయంతో జిల్లాల విభజన జరిగిం ది. ఆరోజు నాయకుల బెదిరింపులకు అనుగుణంగా విలువైన భూములు ఇవ్వకపోవడంతో వారి భూములను 22ఏ జాబితాలో చేర్చారు. కూటమి ప్రభుత్వంలో అటువంటి చర్యలకు తావు లేకుం డా మీ చేతికి మీ భూమి పేరిట కార్యక్రమం నిర్వహించి 22 ఏ భూస్వేచ్ఛలో భాగంగా ఒకే రోజు ఐదు వందల మంది భూ సమ స్యలను పరిష్కరించి రికార్డు సృష్టించినట్లు తెలిపారు.

**నాడు అన్యాయం.. నేడు అర్హులకు పింఛన్లతో న్యాయం**

కోటబొమ్మాళి : ఇక్కడి ప్రకాశ్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఇందులో.. టెక్కలి నియోజకవర్గం, నందిగాం మండలం, దీనబంధుపురానికి చెందిన లబ్ధిదారులకు పింఛను ఇచ్చారు. గత ప్రభుత్వ పాలనలో రాజకీయ కక్షతో 9 మంది అర్హులైన లబ్ధిదారుల పింఛన్లు తొలగించారు. దీంతో ఈ అన్యాయంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం వారికి సంపూర్ణ న్యాయం చేసింది. పింఛన్లు తొలగించిన తేదీ నుంచి ఇప్పటివరకు చెల్లించాల్సిన మొత్తం బకాయిలను పూర్తిగా విడుదల చేస్తూ రూ.18 లక్షలు మంత్రి అచ్చెన్నాయుడు లబ్ధిదారులకు అందించారు. కోటబొమ్మాళి పొంద ర వీధికి చెందిన 25 మంది అర్హులైన లబ్ధిదారుల కళ్లలో మంత్రి ఆనందాన్ని నింపారు. సుమారు 50 ఏళ్లుగా భూములు సాగు చేస్తున్నప్పటికీ వారి పేర్లపై ఎలాంటి అధికారిక పత్రాలు లేవు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా వారికి వన్-బీ అడంగల్ అందించారు. త్వరలో వీరందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనుం డడంతో ఆనందం వ్యక్తం అవుతోంది. వారంతా అచ్చెన్నకు కృత జ్ఞతలు తెలిపారు.

**పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

బలగ, కుమ్మరి వీధి - పాలకొండ రోడ్డు వరకు రూ.1.23 కోట్లతో బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం చిట్టివారి తోట - బలగ రోడ్డు వరకు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభిం చారు. బాబాజీ తోటలో రూ.19.90 లక్షలతో రెండు సీసీ రోడ్లు, డ్రెయిన్ కవర్లు ప్రారంభించారు. అనంతరం వరం కాలనీ లైన్ 1,2లలో సిద్ధిపేట రోడ్డు (మిర్తిబట్టి) శంకుస్థాపన చేశారు. రూ.56.95 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, శ్రీకాకుళం నగర కార్పొ రేషన్ కమిషనర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఏపీ ప్రథమం

- **సమాజంలో అంతరాలు తగ్గించేందుకే పీ4**
- **కూటమి ప్రభుత్వంలో గ్రామ స్థాయిలో అభివృద్ధి**
- **ప్రకాశం జిల్లాలో అద్దంకి విలీనంతో ప్రజలకు మేలు**
- **విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం సమాజంలో అంతరాలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం జే.పంగులూరు మండలం నూజెళ్లపల్లిలో బుధవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల కు పింఛన్లు పంపిణీ చేసి వారి కష్ట సుఖాలు అడిగి తెలుసు కున్నారు. పేదల పెన్షన్‌ను వెయ్యి పెంచడానికి వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల సమయం తీసుకుంటే సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పెన్షన్‌ను ఒకేసారి వెయ్యి రూపాయిలు పెంచారని తెలిపారు. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి అత్యధికంగా నెలకు రూ.15,000 అందిస్తున్నామ న్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సుమారు 65 లక్షల మందికి సామాజిక పెన్షన్లు ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు. డీఎస్సీ ద్వారా 16,300 టీచర్ పోస్టులతో పాటు, 6 వేల పోలీస్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేసి 20 లక్షల ఉద్యోగాల కల్పనలోనూ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని గుర్తు చేశారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలో గ్రామస్థాయిలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నా, కూటమి ఏం చేసిందని జగన్‌రెడ్డి సిగ్గు లేకుండా ప్రశ్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజెళ్లపల్లిలో పింఛన్ల పంపిణీ అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ముందుగా రూ.20 లక్షలతో గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను ప్రజలకు అంకితం చేశారు. రూ.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. అనంతరం దాతలు ఇచ్చిన 46 సెంట్లను ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు అందజేశారు. దాతల సహాయంతో రూ.9 లక్షలతో నిర్మించిన ఆడిటోరియాన్ని ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన నూజెళ్లపల్లి పార్టీ కార్యాలయా న్ని కార్యకర్తలకు, అభిమానులకు అంకితం చేశారు. సమాజంలో అంతరాలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని వెల్లడించారు. అద్దంకి పరిధిలో ఇప్పటికి 20కిపైగా కమ్యూనిటీ హాళ్లు సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పీ4 కార్యక్రమంలో అవకాశం ఉన్న మరింత మంది భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అద్దంకి నియోజక వర్గం జే.పంగులూరు మండలం నూజెళ్లపల్లిలో ఎంపీపీ పాఠశాల, అలవలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని 130 మంది విద్యార్థు లకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అద్దంకి పరిధిలో ఇప్పటికే సుమారు 6వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించినట్లు వెల్లడించారు.



**అద్దంకి రెవెన్యూ డివిజన్ ప్రారంభం..**

అద్దంకి ప్రజల చిరకాల వాంఛ అద్దంకికి ప్రత్యేక రెవెన్యూ డివిజన్ కేటాయించడంపై 15 సంవత్సరాల కల సాకారమైందని హర్షం వ్యక్తం చేశారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. దీనికి సహక రించిన సీఎం చంద్రబాబుతో పాటు పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి లోకేష్‌కు, మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం అద్దంకి ఆర్డీవో కార్యాలయం ప్రారంభం సందర్భంగా పలువురు అధికారులు మంత్రిని మర్యా దపూర్వకంగా కలిశారు. అద్దంకి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశంలో కలపడం పట్ల ప్రజలు సంబరాలు చేసుకున్నారు. అద్దంకి మండలంలోని మణికేశ్వరంలో సీఎం చంద్రబాబు, మంత్రి గొట్టిపాటి చిత్రపటాలకు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.

# మూడు మున్సిపాలిటీల గ్రేడ్ పెంపు

## ప్రభుత్వం కీలక నిర్ణయం




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రెండు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ, తణుకు హోదా పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న ఏడు మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచింది. గడిచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసు కుని హోదాను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1కు పెంచింది. 2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపుతూ నిర్ణయం తీసుకుంది. ఇవాల్టి నుంచే మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పురపాలక పట్టణాభి వృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ట్రైనీ కానిస్టేబుళ్లకు గుడ్‌న్యూస్

**స్టైపెండ్ పెంచుతూ ఉత్తర్వుల జారీ**




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు ప్రభుత్వం భారీ గుడ్‌న్యూస్‌ను అందించింది. ట్రైనీ కానిస్టేబుళ్ల స్టైపెండ్‌ను భారీగా పెంచేసింది. ప్రస్తుతం ట్రైనీ కానిస్టేబుళ్ల స్టైపెండ్ రూ.4500లుగా ఉంది. ప్రభుత్వం దాన్ని భారీగా పెంచి రూ.12000 వేలు చేసింది. ఈ మేరకు హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ జీవో జారీ చేశారు. డిసెంబర్ 16వ తేదీన మంగళగిరి ఏపీఎస్పీ 6 బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్ర మంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. కానిస్టేబుళ్లుగా ఎంపికైన 5,757 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరినవారు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. శిక్షణ పొం దుతున్న కానిస్టేబుళ్లకు స్టైపెండ్‌ను పెంచుతున్నామని ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు న్యూ ఇయర్ గిఫ్ట్‌గా జీవో నెంబర్ 183ను హోంశాఖ జారీ చేసింది.

చైతన్యరథం

# పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి

- నిర్వాసితులకు ఏడాదిలోనే రూ.1894 కోట్ల విడుదల
- వారంలో వెలిగొండ పనులను సీఎం పరిశీలిస్తారు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

విజయవాడ (చైతన్యరథం): పోలవరం పనుల పురోగతిని కళ్లుండి చూడలేని కబోదిలా వైసీపీ తయారైందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీ కరపత్రిక సాక్షిలో పోలవరం పనుల పురోగతిపై విమర్శ లు చేయడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల అధికారం ఇస్తే 2 శాతం పనులు మాత్రమే చేయగలిగారని, అలాంటప్పుడు ఆ పార్టీ పోలవరం పనుల గురించి మాట్లాడటం, విమర్శలు చేయడం విడ్డూరం కాకపోతే మరి ఏమిటన్నారు. 2014 –19 హయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం పనులు 72 శాతం పూర్తయిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 13 శాతం పూర్తి చేయగలిగామన్నారు. మొత్తంగా చూస్తే పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. పోలవరం పనులు పరుగులు పెడుతున్న విషయాన్ని ఆయన వివరించారు. 2027 సంవత్సరం చివరికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యక్ష పర్యవేక్షణ, శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు నిర్దేశిత గడువు కంటే ముందుగా 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో, లేదో చెప్పలేమని అసెంబ్లీ సాక్షిగా చేతులెత్తేసిన వైసీపీ ప్రభుత్వ హయాంలోని ఇరిగేషన్ మంత్రులు, సాక్షాత్తు నాటి ముఖ్యమం త్రి జగన్ ఈరోజు మాట్లాడటానికి అనర్హులన్నారు. నాడు కేంద్రం రీయింబర్స్ చేసిన 3,000 కోట్ల నిధులను మళ్లించేసి పోలవరాన్ని ముంచేసిన ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. జగన్ విధ్వంసం చేసిన డయాఫ్రమ్ వాల్ స్థానే కొత్త డయాఫ్రం వాల్ నేటికి పూర్తి చేయగలిగామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరంలోనే నిర్వాసితులకు ఏడాదిలోనే రూ.1894 కోట్లు విడుదల చేసిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి 2026లో అనకాపల్లి వరకు నీరు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.



**సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ పనులు**

రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురో గతిని వివరించారు. 2026 సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో తమ శాఖ పనిచేస్తుందన్నారు. జనవరి మొదటివారంలో సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని చెప్పారు. రూ456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులు చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. అలాగే రాయలసీమలోని హంద్రీనీవా, ఉత్తరాంధ్రలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయించు కుని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహా దారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

# విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా అడుగులు

- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- సూపర్‌సిక్స్ హామీలు సూపర్ హిట్
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



మంగళగిరి(చైతన్యరథం): అమరావతి రాజధాని అభివృద్ధి విధ్వంసం నుంచి విజన్ వైపు, అరాచకం నుంచి అభివృద్ధి వైపు రాష్ట్రం దూసుకుపోతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీ ఆర్ భవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 నెలల కూటమి పాలనలో పెట్టుబడులకు స్వర్గధామిగా ఆంధ్రప్రదేశ్ మారిందని హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తూ మాటల పాలన కాదు చేతల పాలన అని కూటమి ప్రభుత్వం నిరూపించింది. జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పితే కూటమి ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీ మేరకు మాటకు కట్టుబడి అమలు చేశాం. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డ చదవాలి అనే దృఢ సంకల్పంతో 67 లక్షల మందికి రూ.8,745 కోట్లు ఖర్చు చేసింది. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా ద్వారా 63 లక్షల మందికి రూ.50 వేల కోట్లు నేరుగా అందించారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. దానికి ఖర్చు నిమిత్తం రూ.1,200 కోట్లను ప్రభుత్వమే భరించింది. దీపం పథకం కింద 2.65 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరాకు రూ.2,104 కోట్లు ఖర్చు చేసింది. మౌజన్లు, ఇమామ్‌లకు గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన నిధులను విడుదల చేసి రూ.90 కోట్లు చెల్లించింది. పురోహితులకు రూ.15 వేలు పారితోషికం, గీత కార్మికులకు లిక్కర్ షాపుల్లో 10 రిజర్వేషన్, చేనేత కార్మికులకు పెన్షన్లు, మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం, ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు సహాయం.. ఇవి అన్నీ నిజమైన సంక్షేమానికి ఉదాహరణలు. ఈరోజు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.70,000 కోట్లు కేవలం సంక్షేమానికి కేటాయించిన ప్రజా ప్రభుత్వం ఇది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా వేగంగా రాష్ట్రం అభివృద్ధి"సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా అవసరం అన్న దృక్పథంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తూ భారీ పెట్టుబడులు ఆకర్షిస్తోంది. కొత్త పాలసీలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని పెట్టుబడులకు కేంద్రంగా విజనరీ లీడర్ చంద్రబాబు, డైనమిక్ లీడర్ లోకేష్ మార్చారు. సీఐఐ సమిట్ ద్వారా పెట్టుబడులు తీసుకొచ్చి లక్షల ఉద్యోగావకాశాలు కల్పిం చే దిశగా చర్యలు చేపట్టారు. నేడు రాష్ట్ర జీడీపీ 11 శాతం పైగా వృద్ధి సాధించింది. మెగా డీఎస్సీ పేరుతో ఐదేళ్ల మోసం చేసిన గత ప్రభుత్వానికి భిన్నంగా ఈ ప్రభుత్వం 18 నెలల్లోనే 16 వేల్ టీచర్ పోస్టులను భర్తీ చేసింది. గత ప్రభుత్వం చేతకాని తనంతో నిలిచిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను పూర్తి చేసి 6 వేల కానిస్టేబుల్ నియామకాలు చేశాం. ప్రతి ఆంధ్రుడు గర్వపడేలా రాజధాని అమరావతి నిర్మాణం వేగం పుంజుకుంది. నాలెడ్జ్ సిటీ, హెల్త్ సిటీ, ఇండస్ట్రియల్ క్లస్టర్లు, రాయలసీమ అభివృద్ధి ఇలా అన్ని రంగాలు, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం. ఈ మంచి పాలనను చూసి ఓర్చుకోలేక చౌకబారు విమర్శలు చేస్తున్న జగన్‌రెడ్డి తీరును ప్రజలు గమనించాలని కోరారు.

# ప్రజల ఆకాంక్షల మేరకే జిల్లాల పునర్విభజన

- రాయచోటి అభివృద్ధిపై సీఎం ప్రత్యేక శ్రద్ధ
- మదనపల్లి జిల్లాతో ఎవరికి ఎటువంటి నష్టం జరగదు
- వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు విశ్వసించరు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాస్

రాయదుర్గం(చైతన్యరథం): ప్రజల ఆశలు, ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని జిల్లాల పునర్విభజన జరిగింది.. రాయచోటి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు..జిల్లాల పునర్విభజనపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు విశ్వసించరని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాస్ అన్నారు. రాయదుర్గంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి అనాలోచితంగా, స్వార్థ పూరితంగా చేసిన జిల్లాల ఏర్పాటును కూటమి ప్రభుత్వం సరి చేసిందన్నారు. ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడం వైసీపీ పార్టీ వాళ్లకు పరిపాటిగా మారిందని విమర్శించారు. ఆ పార్టీ ఉనికి కోసం జిల్లాల జిల్లాల పునర్విభజన అంశాన్ని రాజకీయ ప్రయోజనాలు కోసం వాడుకుంటుందని దుయ్యబట్టారు. కుట్రలు, కుతంత్రాలకు వైసీపీ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని విమర్శిం చారు. వైసీపీకి రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమైతే.. చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి ప్రజా ప్రయోజ నాలే మొదటి ప్రాధాన్యమన్నారు. అన్నమయ్య పేరును తొలగించలేదు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు విలువనిస్తూ, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని జిల్లాల పునర్విభజన పూర్తి చేశామన్నారు. అన్నమయ్య జిల్లా పైన వైసీపీ నేతలు అనవసర రాద్దాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అన్నమయ్య పేరును ఎక్కడ తొలగిం చలేదని, కేవలం జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు మార్పుడం జరిగిందన్నారు. రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల వారి ఆకాంక్ష మేరకు ఆ ప్రాంతాలను వేరే జిల్లాల్లో కలపడం జరిగిందన్నారు. రాయచోటి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ రాయచోటి జిల్లా కేంద్రం కాకపోయినా భవిష్యత్తులో దాని అభివృద్ధికి ప్రత్యే కమైన శ్రద్ధ తీసుకుంటానని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబా బు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాయచోటి ప్రజలకు ఎక్కడ అన్యాయం జరగదని కూటమి ప్రభుత్వం వాళ్లకు భరోసాను ఇచ్చిందని తెలిపారు. మదనపల్లి జిల్లా కేంద్రం కావడం వల్ల ఎవరికి ఎటువంటి నష్టం జరగదని పేర్కొన్నారు. 28 జిల్లాలతో కూడిన రాష్ట్ర స్వరూపం పూర్తిగా ఆయా ప్రాంతాల అవసరాలు, పరిస్థితులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పునర్వి భజన జరిగిందని తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు, ఎవరి స్వార్థాలు లేవని స్పష్టం చేశారు. జిల్లాల పునర్విభజనని రాష్ట్ర ప్రజలందరూ అర్థం చేసుకుని సంపూర్ణ మద్దతు తెలుపు తున్నా.. కొంతమంది వైసీపీ నాయకులు మాత్రం పని కట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరని హితవుపలికారు.



ప్రభుత్వాసుపత్రుల్లో సీనియర్ రెసిడెంట్లుగా

# 784 మంది స్పెషలిస్టులు

- ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌లో పీజీ వైద్యుల భర్తీ
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం): సెకండరీ/ టీచింగ్ ఆసుపత్రుల్లో సీనియర్ రెసిడెంట్‌గా ఏడాదిపాటు పనిచేసేలా పీజీ మెడికల్ వైద్యుల కు పోస్టింగులు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మానవ ప్రమేయం లేకుండా ఆన్‌లైన్ కౌన్సిలింగ్ ద్వారా మొత్తం 23 డిపార్ట్‌మెంట్లలో పోస్టింగులు ఇచ్చి నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టింగులు పొందిన వైద్యులు జనవరి 5వ తేదీలోగా సదరు ఆసుపత్రుల్లో విధుల్లో జాయిన్ కావాలని స్పష్టం చేశారు. 2022–23 విద్యా సంవత్స రంలో రాష్ట్ర కన్వీనర్ కోటాలో, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలలో ప్రవేశాలు పొంది, పీజీ పూర్తి చేసిన వైద్యులు ఏడాదిపాటు తప్పనిసరిగా ప్రాంతీయ, సామాజిక, జిల్లా, బోధనాసుపత్రుల్లో పనిచేసే విధానం అమల్లోకి వచ్చింది.

**6 నెలల అనంతరం మరో ఆసుపత్రిలో విధులు**

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ గత వారం జారీచేసిన నోటిఫికేషన్ అనుసరించి కన్వీనర్ కోటాలో 784 మంది ప్రవేశా లు పొందారు. వీరిలో 8 మంది మినహా మిగిలిన వారు ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 348 మందికి(13 డిపార్ట్‌మెంట్లు) జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనిక్, పీడియాట్రిక్, ఇతర స్పెషాలిటీల్లో పని చేసేలా సెకండరీ (సీహెచ్ సీ, ఏరియా, డిస్ట్రిక్ట్) ఆసుపత్రుల్లో పోస్టింగులు ఇచ్చారు. మిగిలిన వారిని బోధనాసుపత్రులకు కేటాయించారు.

ప్రతి వైద్యుడు 6 నెలల పాటు ఒక బోధనా సుపత్రి, మరో 6 నెలలపాటు సెకండరీ ఆసుపత్రిలో పనిచేయా ల్సి ఉంటుందని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రవర్తిబాబు వెల్లడించారు. ప్రస్తుతం వైద్యులకు అందజేసిన పోస్టింగ్ ఉత్తర్వుల్లోనే 6 నెలల అనంతరం ఏ ఆసుపత్రిలో పనిచేయాలో కూడా స్పష్టంగా తెలిపినట్లు పేర్కొన్నారు. నాన్ క్లినికల్ (ఆరు బ్రాంచ్‌లు) వైద్యులు బోధనాసుపత్రుల్లోనే పనిచేయాలి. అలాగే రేడియేషన్ ఆంకాలజీ వంటి బ్రాంచెస్ వారికి కూడా టీచింగ్ ఆసుపత్రులోనే పోస్టింగులు ఇచ్చారు.

**మార్కుల ప్రతిపాదికన పారదర్శకంగా పోస్టింగులు**

మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎంబీబీఎస్, పీజీ, ఇతర ప్రవేశాల్లో అనుసరించిన ఆన్‌లైన్ కౌన్సిలింగ్ విధానాన్నే సీనియర్ రెసిడెంట్స్‌కు పోస్టింగులు ఇవ్వడంలోనూ అనుసరించినట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ తెలిపారు. పీజీ వైద్య విద్య పరీక్షల్లో సాధించిన మార్కుల ప్రతిపాదికన ప్రాధాన్యత క్రమంలో పోస్టింగులు ఇవ్వామని, పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగిందని పేర్కొన్నారు. కౌన్సిలింగ్‌లో పాల్గొనని వారికి ఒరిజినల్ డిగ్రీ పట్టాల జారీ జరగదని, లేదంటే జరిమా నా కింద రూ.40 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 784 మందిలో 8 మంది ఆప్షన్లు ఇవ్వలేదని చెప్పారు. నిబంధనల ప్రకారం వీరికి కూడా పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. పీజీ వైద్య విద్య పూర్తిచేసిన వారు 18 నెలల్లోగా ఏడాదిపాటు ప్రభుత్వ సర్వీసులో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.

# సంక్షేమాభివృద్ధిలో రికార్డులు సృష్టించాం

- సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం
- ప్రజల ఆకాంక్షల మేరకు సంక్షేమ పథకాలు
- 2025కి మించి 2026లో చేసి చూపిస్తాం
- గడపనా అభివృద్ధి ప్రతిబింబింపచేస్తాం
- ఇది ట్రైలర్..కత్తులు దూస్తే తోలు తీస్తాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- ఉత్తమ కార్యకర్తలకు అవార్డుల ప్రదానం



మచిలీపట్నం (చైతన్యరథం): సంక్షేమాభివృద్ధి విషయంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఉత్తమ కార్య కర్తలకు అవార్డులు అందజేశారు. ప్రజల ఆకాంక్షలకు అధిక ప్రాధాన్యమిస్తూ డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ స్పీడ్‌తో పనిచేస్తుం దని అన్నారు. 2025 సంవత్సరంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధికి మించి 2026 సంవత్సరంలో చేయబోతున్నాం. రాష్ట్రంలో సంక్షేమాన్ని సువర్ణాక్షరాలతో లెక్కించేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. దేశంలో సంక్షేమానికి శ్రీకారం చుట్టింది అన్న ఎన్టీఆర్. రూ.2కే కిలో బియ్యం, పక్కా ఇల్లు వంటి పథకాలు తీసుకొచ్చిన ఘనత టీడీపీది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం లో సుమారు 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. పెన్షన్ కోసమే ఇప్పటివరకు 50 వేల కోట్లు పంపిణీ చేశాం. తల్లికి వందనం 67 లక్షల మందికి అందించాం. ఉచిత గ్యాస్ పథకంలో ఇప్పటి వరకు 2 కోట్ల సిలిండర్లు అందించాం. విద్య ఉద్యోగ ఉపాధి కోసం వెళ్ళే మహిళలకు ఉచితంగా బస్సు సదుపాయం కల్పిస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకంతో కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం 14 వేలు కలిపి అందిస్తోంది. రైతులు పంట అమ్మిన 24 గంటల్లో వారి ఖాతాలో నిధులు జమ చేస్తు న్నాం. మరి రైతులకు కాకుండా మామిడి పత్తి మిర్చి పొగాకు వంటి వాణిజ పంటలకు కూడా అండగా నిలుస్తున్నాం. తుపాన్లతో నష్టపోయిన వారికి తక్షణమే ఆర్థిక సాయం అందించాం. గత ఐదేళ్లు సాగునీటి కాలువల్లో చారెడు మట్టి తీసిన పాపాన పోలేదు. కూటమి అధికారంలోకి రాగానే అన్ని కాలువల్లో మట్టి తొలగించి పంటలను కాపాడుకున్నామని వివరించారు.

### రాష్ట్ర అభివృద్ధే తొలి అజెండా

రాష్ట్ర అభివృద్ధి తొలి అజెండాగా అడుగులు వేస్తున్నాం. పీపీపీ విధానంలో ఆస్పత్రుల అభివృద్ధి చేస్తుంటే జగన్‌రెడ్డి విషం చిమ్ము తున్నాడు. ప్రజలపై భారం పడకుండా ఆస్పత్రుల నిర్మాణం పూర్తి చేసి పేదలకు మెరుగైన వైద్యం, నాణ్యమైన వైద్య విద్య అందించా లనుకుంటే అడ్డుకోవాలని చూస్తున్నాడు. యోగాను రుషికొండకు కొట్టిన బోడి గుండును పోల్చడం జగన్‌రెడ్డి లాంటి వింత వ్యక్తులకే సాధ్యం. ప్రపంచానికి ఆదర్శంగా యోగా నిర్వహిస్తుంటే.. దాన్ని తన విలాసం కోసం కట్టుకున్న పాలస్ ఖర్చుతో పోల్చడం సిగ్గు చేటు. యోగా డే కోసం ఖర్చు చేసిన ప్రతి రూపాయి కేంద్ర ప్రభుత్వం అందించిన విషయం కూడా తెలియకపోవడం సిగ్గు చేటని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమానం గా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతు న్నామని తెలిపారు. విశాఖలో పెట్టుబడుల సదస్సుతో 15 లక్షల కోట్ల పెట్టుబడిలను ఆకర్షించాం. 20 లక్షల మందికి ఉద్యోగులు కల్పించాలా సన్నాహాలు చేస్తున్నాం. సుమారు 26 పాలసీలు తీసుకొచ్చి పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటు అందిస్తున్నాం. గతంలో పరిశ్రమలను తరిమేస్తే.. నేడు స్పీడ్ అప్ డూయింగ్‌తో తిరిగి రప్పిస్తున్నాం. క్వాంటం కంప్యూటింగ్‌కు ఏపీని కేంద్రంగా చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. గూగుల్ డేటా సెంటర్ రాకతో రిలయన్స్, అదాని, టీసీఎస్ డేటా సెంటర్లు కూడా ఏర్పాటుకు ముందుకొచ్చాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తున్నాం. విజన్ 2047 సాకారం లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు.సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. పోలవరం పనులు వచ్చే ఏడాదికి పూర్తి చేస్తామని తెలిపారు. అమరావతి అభివృద్ధిని వేగవంతం చేశాం. ఎన్టీఆర్ వైద్య సేవలో భాగంగా 1500 వైద్య సేవలు అందిస్తున్నాం. అవి కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అవసరమైన మేరకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. మెగా డీఎస్సీతో 16,800 మంది ఉపాధ్యాయులను నియమించాం. స్కూళ్లలో సన్నబియ్యంతో మధ్యా హ్న భోజనం అమలు చేస్తున్నాం. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి దిశగా నడిపించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవా లని ఎవరైనా ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటివరకు కూటమి ప్రభుత్వ ట్రైలర్ చూశారు. ఇకపై ఎవరైనా రప్పా రప్పా అంటూ కత్తులు దూసినా... రక్తాభిషేకాలతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నించినా తోలు తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురు మూర్తి, ఉపాధ్యక్షులు గోప్ సత్యనారాయణ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 18 నెలల్లోనే 90 శాతం హామీల అమలు

- ఇది ప్రజలు మెచ్చిన ప్రభుత్వం
- డబుల్ ఇంజిన్ సర్కార్ ఏంటో అర్థమైంది
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 90 శాతం హామీలను అమలు చేసిందని మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. బుధవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిలో ఎం తో పురోగతి సాధించింది. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం సృష్టించి.. శాంతి భద్రతలు లేకుండా చేశారు..నాటి పాలనలో రాష్ట్ర అభివృద్ధి లేదు.. సంక్షేమ పథకాలు అమలు చేశా మని చెప్పడమే తప్ప.. జగన్‌రెడ్డి చేసింది మాత్రం శూన్యం. ఆయన బటన్ నొక్కుడు అంటాడు.. లక్ష మందికి చేరాల్సిన పథకా లు కేవలం 10 వేల మంది చేరేలా చేసేవాడు. చివరి ఏడాది అంతా కూడా బకాయిలతోనే పబ్బం గడుపుకున్నాడు. ఇలాంటి దుర్భరమైన పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యత మంచిగా ఉండటం వల్లనే డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. ఎన్నికల హామీల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీ సూపర్‌సిక్స్. 18 నెల ల్లోనే 90 శాతం సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసి చూపిం చింది కూటమి ప్రభుత్వం. జగన్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ అన్నాడు.. అధికారంలోకి రాగానే మడత పెట్టి జేబులో పెట్టుకున్నాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుమారు 16 వేల మెగా డీఎస్సీ పోస్టులను భర్తీ చేసింది. తల్లికి వందనం పథ కం.. జగన్ రెడ్డి ఇద్దరు పిల్లలు ఇస్తానని చెప్పి ఒకరికే ఇచ్చావ్. కూటమి ప్రభుత్వం మాత్రం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఈ పథకాన్ని అమలు చేసి చూపించింది. ఈ పథకం ద్వారా ఈ రాష్ట్రంలో 67 లక్షల మంది పిల్లల తల్లులకు లబ్ధి చేకూరింది. జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే పింఛన్ ను రూ.3 వేలు చేస్తానని చెప్పి.. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి రూ.250 పెంచుతానంటూ జే టార్న్ తీసుకున్నావ్.. చివరి ఏడాది 4 నుంచి 5 నెలల ముందు రూ.3 వేలు చేశావ్. కూటమి అధికారంలోకి రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేసి చూపించాం. అది కూడా ఏప్రిల్ నెల పెంచిన మొత్తాన్ని లబ్ధిదా రులకు అందజేశాం. దివ్యాంగులకు రూ.6 వేలు, కిడ్నీ, తలసే మియా వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు, పూర్తిగా అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి రూ.15 వేలు కూటమి ప్రభుత్వం అందజేస్తుంది. ఈ రకమైన సంక్షేమం దేశంలో ఎక్కడ కూడా అమలు కావట్లేదు. జగన్‌రెడ్డి పెట్టి పోయిన అప్పులు, ఆర్థిక విధ్వం సం నుంచి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృఢ సంకల్పంతో సూపర్ సిక్స్ హామీలను అమలు చేసుకుంటూ వచ్చారు.

### జగన్‌రెడ్డి విధ్వంసాన్ని ప్రజలు మరువలేదు

గత జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఉద్యోగాలు లేవు.. సంక్షేమం లేదు.. అభివృద్ధి లేదు.. ఇసుకను అపేసి నిర్మాణ కార్మికులను ఇబ్బందులకు గురి చేశాడు. లిక్కర్ ద్వారా ఆరోగ్యాలు పాడు చేసి.. కుటుంబాలను రోడ్డున పడేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభు త్వంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం. ఇవికాకుండా రైతు లకు అన్నదాత సుఖీభవ పథకాన్ని తీసుకువచ్చాం. కౌలు రైతును కూడా ఏ విధంగా అమలు చేయాలనేది చర్చలు జరుగుతున్నాయి. మత్స్యకారులకు రూ.20 వేలు, ఆటో డ్రైవర్లకు రూ.15వేలు అందజేశాం. మైనార్టీలకు, కులవృత్తులపై అధారాపడ్డ వారందరికీ కూడా రూ.3600 కోట్లు ఖర్చు చేశాం. ఫాస్టర్లకు గౌరవ వేతనం అందించేందుకు రూ.51 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయిం చింది. ఇమామ్‌లకు నెల రూ.10 వేలు, మౌజమ్‌లకు రూ.5 వేలు, పురోహితులకు నెలకు రూ.15 వేలు కూటమి ప్రభుత్వం అందజేస్తుంది. గత ప్రభుత్వ పాలనలో దూప, దీప నైవేద్యాలకు అని చెప్పారు కానీ, ఎక్కడ అమలు కాలేదు. నాయీ బ్రహ్మణులకు కూటమి ప్రభుత్వం రూ.25 వేలకు గౌరవ వేతనం పెంచింది. జూనియర్ లాయర్‌లకు రూ.15వేల అందజేశాం. రాష్ట్ర వ్యాప్తం గా పేద మహిళలకు లక్ష కుట్టు మిషన్లు అందజేసినట్లు తెలిపారు.

### రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నారు

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జాబ్ క్యాలెండర్లు తీసేశారు. గ్రూప్ – 1 మీద విచారణ జరుగుతుంది. గ్రూప్ –2లోనూ అవకతవకలు చేశారు. ఉద్యోగస్థులకు సంబంధించి రూ.40 వేల కోట్లు బకాయిలు పెట్టారు. రూ.12 వేల కోట్లు ఇప్పటికే కూటమి ప్రభుత్వం చెల్లిం చింది. అందులో ప్రధానమైనవి డీఎస్సీ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుమారు 16 వేల మంది ఇచ్చాం. వాళ్లకు ఉన్న స్టైపండ్ రూ.4,500 ఉంటే దానిని రూ.12500లకు పెంచాం. పోలీసు కానిస్టేబుల్స్ సెలక్షన్ జరగా ల్సి ఉండగా జగన్‌రెడ్డి చిన్న చూపు చూస్తే మన ముఖ్యమంత్రి చంద్రబాబు 5,757 ఎంపికైన కానిస్టేబుళ్లను కుటుంబాలతో సహా పిలిచి అపాయింట్‌మెంట్ అందజేసినప్పుడు వారి ఆనందం మాట ల్లో చెప్పలేం. అదే కూటమి ప్రభుత్వానికి దీవెన. అంగన్‌వాడీలకు కూడా గ్రాట్యుటీ కూడా అందజేశాం. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చే నాటికి అన్ని శాఖల్లో ఉన్న బకాయిలు రూ.లక్ష కోట్లు. అవి తీర్చుకుంటూ.. రైతులకు ధాన్యం బాకీలు తీర్చి.. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించి.. కాంట్రాక్టర్లు, ఉద్యోగస్తుల బకాయిలు తీర్చి చంద్రబాబు గాడిన పెడుతున్నారు. జగన్‌రెడ్డి పాలనలో రూ.450 కోట్లతో విశాఖపట్నంలోని కొండమీద అతిథి గృహాలు కట్టుకున్నాడు. విమాన ప్రయాణ ఖర్చులకు రూ.222 కోట్లు అయ్యాయి. ఇటు వంటి దుబారా ఖర్చులను చూసుకుంటే భారీగా దుర్వినియోగం కనిపిస్తుంది. ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.1 ఖర్చు పెట్టిన పాపాన పోలేదు. టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి మొదటి ప్రాధా న్యతనిస్తుంది. విశాఖపట్నంలో భారీ పెట్టుబడులు వస్తున్నాయి. రాష్ట్రంలో రూ.24 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూలు చేసుకున్నాయి. దీంతో దాదాపు 25 నుంచి 26 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. మేము ఎన్నికల హామీల్లో ఇచ్చింది 20 లక్షల ఉద్యోగాలే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ 1..మళ్లీ అ స్థానానికి వెళితేనే ఈ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందు తుంది. క్వాంటం వ్యాలీతో అమరావతి ప్రపంచదేశాలకు అదర్శంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

### అభివృద్ధిని నిరోధించే వ్యక్తి జగన్‌రెడ్డి..

మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల 600 సీట్లు రాష్ట్ర విద్యార్థులకు వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధిని నిరోధించే వ్యక్తి జగన్‌రెడ్డి.. ఈ రాష్ట్రానికి కొట్టిన దెబ్బ రాష్ట్ర ప్రజలకు ఎవరికీ తెలిసి ఉండకపోవచ్చు. ఆయన చేసిన ఆర్థిక విధ్వంసం ఏ విధంగా ఉందో అని ఊహించుకోవడానికి ఇబ్బందికరంగా ఉంది. ఇలాంటి పరిస్థితిలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లటం చాలా కష్టం. కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎదురు నిలిచి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళు తున్నారు. పంచాయతీరాజ్ శాఖకు పూర్వవైభవం తీసుకొచ్చేం దుకు పవన్‌కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేస్తున్నారు. లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖలో అనేక సంస్కరణలు చేపట్టి మెగా పేటీఎంను నిర్వహించారు. పిల్లలు పాఠశాలలో ఏమి చేస్తున్నారనే విషయంపై తల్లిదండ్రులకు ఒక అవగాహన ఉండా లనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ రోజు రిజర్వాయర్‌లలో 1600 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రాష్ట్రంలో భూగర్భ జలాల నిల్వ స్థాయి పెరిగాయి. కరువుతో అలమట్టించే రాయలసీమలో కూడా ఎక్కడ బోర్ వేసినా నీరు వస్తున్నాయి. కేవలం రాష్ట్రాన్ని ముందు నిలబెట్టి తరువాత పరుగులు పెట్టించాలనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు పెంచిన జగన్‌రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో తొలిసారి ట్రూ డౌన్ ఛార్జీలు వచ్చింది. యూనిట్‌కు రూ.0.13 పైసలు తగ్గించామని తెలిపారు.

# గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుక

**సికిల్ సెల్ బాధితులకు త్వరలో బ్లడ్ బ్యాంకు - ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రకటన**

అమరావతి(చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుక ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో సికిల్ సెల్ ఎనీమియా బాధితుల కోసం అతి త్వరలో అరకులో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు కానుంది. దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం జరగనుంది. గతంలో కురిడీ మాటామంతీ కార్యక్రమంలో ఓ గిరిజన మహిళ తమ సమస్యను ఉపముఖ్య మంత్రికి వివరించా రు. దీంతో వైద్య నిపుణుల సూచనలతో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు డిప్యూటీ సీఎం సన్నద్ధం చేశారు. అరకు నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటు కానుంది. గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుక గా నిర్మించనున్న ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలు ఉండనున్నాయి. పవన్‌కళ్యాణ్ చొరవతో దాతల సహకారంతో నిర్మించనున్న ఈ భవనం అరకు ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానం కానుంది.



# నాణ్యమైన విద్యుత్‌తో ప్రజల్లో గౌరవం

**- సిబ్బంది కృషి అభినందనీయం**

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**



విజయవాడ (చైతన్యరథం): ఏపీ పవర్ యుటిలిటీస్ డైరీ 2026 ఆవిష్కరణ, సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమి టెడ్ 6వ వార్షికోత్సవం బుధవారం స్థానిక వెన్యూ కన్వెన్షన్ సెంట ర్‌లో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో కన్నా విద్యుత్ రంగం చాలా కీలకమైనది.. 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయ డం మన లక్ష్యమన్నారు. నాణ్యతతో కూడిన విద్యుత్ నిరంతర సరఫరాతో ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగితే ప్రభుత్వంపై గౌరవం పెరుగుతుందని తెలిపారు. విద్యుత్ రంగ సెక్టార్‌లో అనేక అంశా లు ఇమిడి ఉన్నాయన్నారు. దేశంలో సాంకేతికతను వినియోగిం చుకునే సంస్థల్లో విద్యుత్ రంగ సంస్థ కూడా ఒకటన్నారు. విద్యుత్ సరఫరాలో తక్కువ స్థాయిలో అనగా 9.6 శాతం మాత్ర మే విద్యుత్ లాస్‌తో సరఫరా చేసే రాష్ట్రంగా మనం గుర్తింపు పొందామన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని నాణ్యతను మెరుగుపరుస్తూ నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేలా మన సంస్థ చర్యలు తీసుకుంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ ఆర్థిక సంస్థల సహకారంతో పూర్తి స్థాయిలో నూరు శాతం రాష్ట్రాన్ని విద్యుదీకరించుకున్నామన్నారు. కొండ ప్రాంతాలు గిరిజ న ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో విద్యుత్ రంగం చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. ప్రజలకు సేవ చేయడంలో విద్యుత్ రంగ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రీ ఫేస్ విద్యు త్ సరఫరా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించా రు. వ్యవసాయ రంగానికి ఉచితంగా 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి యూనిట్ కాస్ట్ రూ.4.60 పైసలు ఉండేలా, 2029 నాటికి రూ.4 ఉండే లక్ష్యంతో ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ఏపీసీపీడీసీఎల్ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్‌బాబు ప్రభుత్వం నిర్దేశించుకున్న ఇంధన లక్ష్యాలు, సోలార్, విండ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో సాధించాల్సిన ప్రగతిని వివరించారు.

ఏపీసీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏపీసీపీడీసీఎల్ కంపెనీని ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి ఎంతో కష్టాడుతున్నారని.. రాబోయే కాలంలో కూడా ఇలాగే పనిచేయాల న్నారు.. పీఎం సూర్యఘర్‌ను ప్రతి ఇంటిపైన ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం కోసం కృషి చేస్తున్నామన్నా రు.. గతంలో 60-62 ఉన్న ప్రజాభిప్రాయం, డిసెంబర్ నాటికి 75కి చేరింది. దీనిని 85కి తీసుకెళ్లడమే లక్ష్యమని తెలిపారు. చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రాన్ని విద్యుత్ ప్రమాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం, 100 శాతం సేఫ్టీ - 0 యాక్సిడెంట్స్ అనే లక్ష్యాన్ని చేరుకోవడం మన విధి అన్నారు. విద్యుత్ ప్రమాదాల సంఖ్యను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన కల్పించడం ఒక ఉద్యమంలా జరగాలన్నారు. జేఎండీ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ గత ఏడాది సుమారు 130 కిలోమీటర్ల సర్క్యూట్ లైన్లను, 1200 మెగావాట్ల అదనపు ట్రాన్స్‌మిషన్ సామర్థ్యాన్ని జోడించడం జరిగిందన్నారు. డిస్కామ్‌ల పరిధిలో కొత్తగా 27 సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకువచ్చా మన్నారు. గత ఏడాది దాదాపు 80,000 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేయగా, గరిష్ఠ డిమాండ్ 13,120 మెగావాట్లకు చేరుకుందన్నారు. రాష్ట్ర విద్యుత్ సామర్థంలో సుమారు 40 శాతం వాటా సోలార్, విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులదే అని తెలిపారు. అనంతరం విద్యుత్ రంగ సంస్థలకు చెందిన 2026 నూతన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.పృథ్వీ తేజ్, సీజీఎంలు, జీఎంలు, సీఈలు, ఎస్ఈలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఆలయాల్లో అపచారం జరిగితే సహించేది లేదు

- **శివలింగం ధ్వంసం నిందితుడిని గుర్తిస్తున్నాం**
- **దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



నెల్లూరు(చైతన్యరథం): కోనసీమ జిల్లా ద్రాక్షారామంలోని బీమేశ్వరస్వామి ఆలయంలో శివలింగాన్ని ధ్వంసం చేయడం ద్వారా హైందవుల మనోభావాలు దెబ్బదీశారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సీసీ కెమెరా ఆధారంగా దోషులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నెల్లూరులో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, స్థానిక లోక్‌సభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. బైక్‌పై వచ్చిన వ్యక్తి తనని గుర్తు పట్టకుండా ముఖాన్ని దాచుకుని వచ్చినట్టు అధికారులు నిర్ధారణకు వచ్చారు.. ప్రత్యామ్నాయ శివలింగాన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపించారని వివరించారు. ఇక నంద్యా లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దేవుడి అలంకరణ కోసం వినియోగించే వస్తువులు నకిలీ వెండి వస్తువులని తేలిందన్నారు. వెండి ఆభరణాలు.. ఎలా నకిలీ వస్తువులుగా మారాయనే దానిపై విచారణ జరిపిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేసులు నమోదు చేయాలని ఇప్పటికే ఎండోమెంట్ అధికారులకు ఆదేశించామని గుర్తు చేశారు. సింహాచలం శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ప్రసాదం తయారీ కౌంటర్‌లో తప్పు చేసిన వ్యక్తిపై చర్యలకు ఇప్పటికే ఆదేశించామని వివరించా రు. హిందూ ధర్మం, సనాతన ఆచారాలకు లోటు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఆయన హెచ్చరించారు. తిరుమలలో మంగళవారం ఆన్‌లైన్ ద్వారా అవకాశం పొందిన 75 వేల మంది ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారన్నారు. రామరాజ్య స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద పీట వేస్తున్నారని స్పష్టం చేశారు. ఏఎస్ పేటలో అభివృద్ధి జాతర జరుగుతోందని ఎంపీ వీపీఆర్ తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జాడే కనిపించ లేదని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఒక రోజు ముందే సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీ చేశారని వివరించా రు. ఆర్థికలోటు ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోటీ పడి అభివృద్ధి చేస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవి చంద్ర తెలిపారు. ప్రతిపక్ష పార్టీ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతూ దుష్ప్రచారం సాగిస్తుందని వైసీపీపై మండిపడ్డారు.

# తప్పుడు అప్పుల లెక్కలతో జగన్నాటకాలు

- **రూ.1.19 లక్షల కోట్లను ఎక్కువ చేసి చెబుతున్నారు**
- **నీలిమీడియా కరపత్రిక సాక్షిలో అబద్ధపు ప్రచారం**
- **కాగ్ లెక్కలను పక్కన పెట్టి మరీ విషం చిమ్ముతున్నారు**
- **ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్‌కుమార్**



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్ర అప్పులపై వైసీపీ, సాక్షి పత్రిక, వైఎస్ జగన్ కలిసి ప్రజలను గందరగోళానికి గురిచేసే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్, టీడీపీ ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ తీవ్రంగా విమర్శిం చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. రూ.1.19 లక్షల కోట్ల అప్పును రూ.2.93 లక్షల కోట్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్న వైసీపీ, నీలిమీడియా దుష్ప్రచారాలు పూర్తిగా అబద్ధం, ఆర్థిక అజ్ఞానానికి నిదర్శనమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేయా లంటే కేంద్ర ప్రభుత్వ అనుమతి అనంతరం మాత్రమే ఆర్బీఐ ద్వారా బాండ్లు జారీ చేయాల్సి ఉంటుందని, ఈ అప్పులన్నింటినీ కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నెలనెలా అధికారికంగా ప్రకటిస్తుందని తెలిపారు. కాగ్ లెక్కల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తం అప్పులు రూ.81,597 కోట్లు. ఇందులో ఏప్రిల్-మే 2024లో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులు రూ. 38,700 కోట్లు. కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు రూ.42,897 కోట్లు మాత్రమే. 2025-26 ఆర్థిక సంవత్సరం (నవంబర్ 2025 వరకు) కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు రూ.77,040 కోట్లు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నవంబర్ 2025 వరకు చేసిన మొత్తం అప్పు రూ.1,19,937 కోట్లు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. అలాంటప్పుడు రూ.2.93 లక్షల కోట్ల అంకె జగన్ ఎక్కడి నుంచి తెచ్చారో వైసీపీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ చేస్తున్న తప్పుడు లెక్కలుకార్పొరేషన్లు, స్వతంత్ర సంస్థలు తీసుకున్న అప్పులను రాష్ట్ర ప్రభుత్వ అప్పులుగా కలిపి చూపడం, సీఆర్డీఏ మార్క్‌ఫెడ్, అమరా వతి నిర్మాణ రుణాలను ప్రభుత్వ అప్పుల్లో చేర్చడం, వర్కింగ్ క్యాపిటల్ లోన్లను కూడా ప్రభుత్వ అప్పులుగా ప్రచారం చేయడం ఇవి ఆర్థిక సూత్రాలకు, బిజినెస్ రూల్స్‌కు పూర్తిగా విరుద్ధమని తెలిపారు. సీఆర్డీఏ అప్పులు అమరావతి రాజధాని నిర్మాణం కోసం తీసుకున్నవని, వాటిని సీఆర్డీఏ సంస్థే తీరుస్తుందని, రాష్ట్ర ప్రభు త్వంపై భారం కాదని స్పష్టం చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ అప్పులు రైతుల ధాన్య సేకరణ కోసం తీసుకునే వర్కింగ్ క్యాపిటల్ లోన్లు మాత్రమేనని తెలిపారు.

**వైసీపీ పాలనలో అప్పులమయం**

వైసీపీ ఐదేళ్ల పాలనలో గ్యారెంటీ, నాన్-గ్యారెంటీ కార్పొరేషన్ రుణాలు.. యూనివర్సిటీలు, బోర్డులు, కార్పొరేషన్ల నుంచి తీసుకున్న డిపాజిట్లు.. లిక్కర్ బాండ్లు, కాంట్రాక్టర్ల బకాయిలు.. ఉద్యోగుల బకాయిలు ఇవన్నీ దాచిపెట్టి వైసీపీ పాలనలో చేసిన అప్పులు తక్కువంటూ జగన్ మాట్లాడడం ప్రజలను మోసం చేయ డమేనని విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతాయుత పాలనతో వైసీపీ హయాంలో మిగిలిపోయిన ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల బకాయిలను చెల్లిస్తోందని తెలిపా రు. అమరావతి నిర్మాణం, పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తూ చంద్రబాబు పాలనను పరుగులు పెట్టిస్తున్నారని ప్రశంసించారు. రూ.1.19 లక్షల కోట్ల అప్పును రూ.2.93 లక్షల కోట్లుగా చూపిం చడం జగన్‌రెడ్డి రాజకీయ నాటకం.. ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజ లు నమ్మరని హితవుపలికారు. అబద్ధాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్య త్తును ఆపలేరని స్పష్టం చేశారు.

# 2026 జీవితాల్లో వెలుగులు నింపాలి

### *హోంమంత్రి అనిత నూతన సంవత్సర శుభాకాంక్షలు*



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు హోంమంత్రి అనిత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026లో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలంది స్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను చేరుకోవాలి. నవ్యాంధ్రప్రదేశ్‌తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు.

**సరికొత్త ప్రయాణానికి నాంది: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



రాష్ట్ర ప్రజలకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరపు మధుర జ్ఞాపకాలను మదిలో గుర్తుతెచ్చుకుంటూ.. సరికొత్త ప్రయాణానికి సిద్ధమ వుతున్న వేళ ఎన్నో ఆశలు, ఆశయాలతో సరికొత్త ప్రయాణానికి నాంది పలుకుతున్నాం. ప్రతిఒక్కరి కలలు సాకారం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. కొత్త ఏడాది ప్రజల జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపాలని, చిరునవ్వులతో, సిరి సంప దలతో తుల తూగాలని ఆకాంక్షించారు. స్వర్ణాంధ్ర రూపశిల్పి, నవ్యాంధ్ర రథసారథి చంద్రబాబు ఆధ్వర్యంలో కొత్త ఏడాది రాష్ట్రం అభివృద్ధి దిశలో మరింత బలమైన అడుగులు పడాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా.. అభివృద్ధి - సంక్షేమ ఫలాలు ప్రతిఒక్కరికీ చేరువయ్యేలా సుపరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకుసాగుతుందని తెలిపారు.

# 8న ఏపీ క్యాబినెట్ భేటీ

**- కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్**

**- చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు**


**- 6వ తేదీ లోపు సమర్పించాలని మెమో జారీ**



అమరావతి(చైతన్యరథం): కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం తేదీ ఖరారైంది. జనవరి 8న ఏపీ కేబినెట్ భేటీ జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6న సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపా దనలు అందజేయాలని అధికారులకు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృ ద్ధి, విద్య, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశా లపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా క్యాబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మనమిత్రలో ద్రవిడ యూనివర్సిటీ ఫలితాలు

### తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్‌లో విడుదల




అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం మొట్టమొదటి సారిగా యూనివర్సిటీ సెమిస్టర్ ఫలితాలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విద్యార్థులకు విడుదల చేయనుంది. ఈ మేరకు యూనివర్సిటీ అధికారులు విద్యా ర్థులకు తెలియజేశారు. గురువారం ఉదయం 10 గంటల కు సెమిస్టర్ ఫలితాలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విడుదల చేయను న్నారు. తద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు విడుదల చేసిన మొట్టమొదటి యూనివర్సిటీగా ద్రవిడ యూనివర్సిటీ గుర్తింపు పొందనుంది. సెమిస్టర్ ఫలితాల కోసం విద్యార్థులు తమ మొబైల్ ఫోనులోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009కు హాయ్ మెసేజ్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చని తెలిపింది.

### శివలింగం ధ్వంసం ఘటన..

# కీలక నిందితుడి అరెస్ట్

**- ఆరు బృందాలతో గాలింపు చర్యలు**

**- సీఎం ఆదేశాలతో వేగంగా దర్యాప్తు**



అంబేద్కర్ కోనసీమ(చైతన్యరథం): ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కపాలేశ్వర స్వామి శివలింగాన్ని ధ్వంసం చేసిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఆరు పోలీసు బృందా లతో నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజ్‌ల ఆధారంగా అనుమానితులను అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల అదుపులో కీలక నిందితుడు ఉన్నట్లు సమాచారం. తోటపేట గ్రామానికి చెందిన 38 సంవత్సరాల యువకుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి పూజలు చేసే అర్చకుడికి, అనుమానిత యువకుడికి మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో శివలింగం ధ్వంసం చేయడానికి కారణమని సదరు యువకుడు చెబుతున్నట్లు సమాచారం. శివలింగానికి పూజలు చేసే సమయంలో అనుమా నిత యువకుడు, అర్చకుడు తరచూ గొడవ పడేవారని తెలు స్తోంది. అర్చకుడు మీద ఉన్న కోపంతో ఆ అనుమానిత యువకుడు శివ లింగం ధ్వంసం చేసినట్లు సమాచారం.

**సీఎం ఆదేశాలు..**

మరోవైపు... ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈ ఘటనకు సంబంధిం చి దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శివలింగం ధ్వంసం ఘటనపై తాను జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో పాటు జిల్లా మంత్రితో మాట్లాడినట్లు ముఖ్యమంత్రికి ఆనం వివరించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఘటనపై దర్యాప్తు అంశాన్ని తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# 2025..చంద్రబాబు మార్క్ పాలన

ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన నుంచి ..రాష్ట్రాన్ని గాడిలో పెడు తూ అభివృద్ధి-సంక్షేమ సమతుల్యతతో ముందుకు నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. 2025లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజల నుంచి విశేష ఆదరణ పొందా యి. తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లను 67.27 లక్షల మంది విద్యార్థులకు నేరుగా అందించడం ద్వారా విద్యారంగానికి బలమైన భరోసా కల్పించా రు. స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకు 3.25 కోట్ల మంది దీనిని ఉపయోగించుకున్నారు. ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం చేశారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఎక్కడైనా పింఛన్ పొందే వెసులుబాటు కల్పించారు. రైతుల సంక్షేమానికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ చేశారు. దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ రూ.2,684 కోట్లతో దాదాపు రెండు కోట్ల సిలిండర్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ల కోసం రూ.50,000 కోట్లకు పైగా వ్యయం చేయగా ఏడాదిలోనే రూ.33,000 కోట్లు పంపిణీ చేశారు, మత్స్యకార భరోసా పథకం ద్వారా ఏడాదికి 1.25 లక్షల మంది మత్స్యకారులకు ఆర్థిక సాయం అందించారు. నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం అందించడంతో పాటు, 204 అన్న క్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల మందికి భోజనాలు అందించారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఎస్సీ వర్గీకర ణను వివాదాలకు తావివ్వకుండా అమలు చేసి, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు కేటాయించారు.పాస్టర్లు, ఇమామ్‌లు, మోజన్లు, పురోహితులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనాలు పెంచారు. జూనియర్ లాయర్లకు గౌరవ వేతనం అందించడంతో పాటు మహిళలకు లక్ష కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ చేపట్టగా, 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి చేసి స్టైఫండ్ పెంపు చేశారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ అమలు చేసి, బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు అందించారు.పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి 84 లక్షల టన్నుల చెత్త తొలగించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్ర మం కింద డోర్ టు డోర్ చెత్త సేకరణ చేపట్టారు. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు, కొత్త రహదారుల నిర్మాణానికి రూ.3,000 కోట్లు వెచ్చించారు.పరిశ్రమల అభివృద్ధికి 23 కొత్త పాలసీలు తీసుకువచ్చి, రాయితీలకు ఎస్క్రో ఖాతాల విధానాన్ని దేశంలో తొలిసారిగా అమలు చేశారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు రాబట్టా రు. ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా భారీ పెట్టుబడులు ఆకర్షించా రు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు చేశారు. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతూ గూగుల్-రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్ శంకుస్థాపన చేశారు. క్వాంటం వ్యాలీకి తొలి అడుగు పడగా అమరావతి పనులు వేగవంతమ య్యాయి. తిరుమలతో పాటు ప్రధాన దేవాలయాల్లో సేవల్లో సంస్కరణలు తీసుకువచ్చి 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానం అమలు చేశారు. విశాఖలో యోగాంధ్ర, కర్నూలు లో సూపర్ జీఎస్టీ సభలను విజయవంతంగా నిర్వహించారు. పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టి పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించారు. ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా వేల గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అడవితల్లి బాట పథకం ద్వారా గిరిజన తండాలకు రోడ్లు నిర్మించి, శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్ అందించారు.అమరజీవి జలధార పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్లు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించారు. హంద్రీనీవా కాలువ విస్తరణతో రాయలసీమకు సాగునీరు అందిం చారు. సమర్థ నీటి నిర్వహణతో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పనుల్లో వేగం వచ్చింది.రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ చేసి రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేశారు. పంటలకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా వెయ్యి కోట్లకు పైగా సాయం అందించారు. రాష్ట్ర ఆర్థికా భివృద్ధి 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్ సాధించింది. రెవెన్యూ సంస్కరణలు, ఉచిత స్థలాల పంపిణీ, డిజిటల్ హెల్త్ కేర్, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు అమలయ్యాయి. విద్యుత్ రంగా న్ని గాడిలో పెట్టి యూనిట్ ధరలు తగ్గించే చర్యలు చేపట్టారు. క్లీన్ ఎనర్జీ రంగంలో లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీలకు అదనపు సాయం అందించారు. క్రైమ్ రేట్ తగ్గించి డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపారు. వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ పాలనతో పాలనకు వేగం తెచ్చా రు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిని కేంద్రాలుగా మూడు రీజియన్ల అభివృద్ధి చేపట్టారు. విశాఖ రైల్వే జోన్, కేంద్రంతో సమన్వయంతో పలు జాతీయ ప్రాజెక్టులు, సెమీకండక్టర్ పరిశ్రమ లు, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు రా(ష్టానికి తీసుకొ చ్చారు. ప్రజాభిప్రాయంతో కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లారు. ఇది మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం. 2025లో కనిపించిన ఈ అభివృద్ధి ఫలితాలే చంద్రబా బు మార్క్ పాలనకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రంగా మార్చే దిశగా ఇది బలమైన పునాది.

కర్రి సాయికృష్ణ
టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి



# పేదల సేవలో ప్రభుత్వ విప్ తోయక

## ● ఎన్టీఆర్, సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, సవరకోటపాడు గ్రామంలో బుధవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడి ఇంటికి స్వయంగా వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క పెన్షన్ లబ్ధిదారులు భద్రత, భరోసా, చిరునవ్వులతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టేలా కూటమి ప్రభుత్వం ముందస్తుగా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బిడ్డిక పద్మావతి, తోటపల్లి దేవస్థానం సభ్యులు ఆరిక జానకి, అరకు పార్లమెంట్ కార్యదర్శి తాడంగి రామారావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, ఎంపీటీసీ మండంగి రమణ, నాయకులు తోయక దామోదర్ రావు, సోనైల రామారావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్యం చరిత్రలో సీఎం చంద్రబాబుది చెరగని ముద్ర

## ● పోలవరం జిల్లా ఏర్పాటుపై ఆదివాసుల హర్షం... ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం



రంపచోడవరం (చైతన్యరథం): మన్యవాసుల చరిత్రలో చెరగని ముద్రగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉంటారని, కూటమి సర్కార్‌కి కృతజ్ఞతగా ఉంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం ఎన్టీఆర్ కూడలిలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పోలవరం జిల్లా ఏర్పాటు చేసినందుకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూటమి సర్కార్ పేరుతో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలో రాజీ లేకుండా సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట ఇచ్చి నెరవేర్చే వ్యక్తి అన్నారు. ఆయన చరిత్రలో ఒక సువర్ణధ్యాయం ఉంటారన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ప్రజల పాలిట దేవుడుగా ఉంటారని కొనియాడారు. మన్యం చరిత్రలో ఆయన చేసే సంస్కరణలు ఎప్పటికి మర్చిపోలేని విధంగా ప్రయోజనకారిగా ఉంటాయన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి సర్కార్‌కి మన్యవాసులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, రాష్ట్ర ఎస్టీకమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, AMC చైర్మన్ లోతా లక్ష్మణరావు,మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, పాపోలు శ్రీనివాస రావు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర, సీతపల్లి దేవస్థానం డైరెక్టర్ సిద్ధా వెంకన్న దొర,ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి, బీసీ విభాగం నాయకులు ఎంపీటీసీ కరక వెంకటరమణ, మాజీ ఎంపీపీ తీగలప్రభ, రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, కంగల పోశమ్మ, మండలపార్టీ అధ్యక్షులు పుల్లయ్య,భాస్కర రావు,రమణారెడ్డి, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు వెదుళ్ల లచ్చిరెడ్డి, గొర్లె చిన నారాయణ, ఉద్యోగ సంఘాల నేతలు బోండ్ల వర ప్రసాద్, ఎల్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం : బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరంని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీపురం మండలం వీరభద్రపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లును ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర లబ్దిదారులకు బుధవారం ఉదయం పంపిణీ చేసారు. అదికారులు, టీడీపీ నాయకులతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు వెల్లిన ఎమ్మెల్యే, పెన్షన్ దార్లను కలిసి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విదంగా పెద్దమొత్తంలో పెన్షన్లు అందచేస్తోందని తెలిపారు. ప్రతీ నెలా ఒకటో తేదీన అధికారులు ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందించడం దేశంలో మొదటిసారి అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్దులు, వికలాంగులు, వితంతువులకు కొండంత భరోసానిస్తున్నాయని వెల్లడించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని, సమాజంలో ప్రతీఒక్కరు ఎదగాలని నిరంతరం తపన పడుతుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఉత్తమ సుపరిపాలన సర్టిఫికెట్లు అందజేసిన గంటా



విశాఖపట్నం (చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీలోని నివాసంలో సుపరిపాలన ఉత్తమ కార్యకర్తల సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలతో పాటు జీవీఎంసీ 1, 2, 3, 4, 5, 7, 98 వార్డులకు చెందిన 40 మందికి ఈ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ... కోటి సభ్యత్వాలు గల రాజకీయ పార్టీగా టీడీపీని నిలబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటారన్నారు. ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా టీడీపీలో కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందని తెలియజేశారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు టీడీపీలో తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, పి.వి. నరసింహం, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# 2025లో కూటమి ప్రభుత్వ పాలన చరిత్రాత్మకం : కిడారి శ్రావణ్



అరకు (చైతన్యరథం): 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో సాధించిన విజయాలు రాష్ట్ర చరిత్రలోనే మైలురాయిగా నిలిచాయని విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయని, 'తల్లికి వందనం' కింద రూ.10,090 కోట్లను 67.27 లక్షల మంది విద్యార్థులకు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు శ్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించగా, ఇప్పటికే 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయని, దీనికి రూ.1,144 కోట్ల వ్యయం జరిగిందని వివరించారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఎక్కడైనా పెన్షన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని, దీపం-2 కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ రూ.2,684 కోట్ల వ్యయంతో దాదాపు రెండు కోట్ల సిలిండర్లు పంపిణీ చేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటివరకు రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు.

# కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు : ఎమ్మెల్యే కోళ్ల




శృంగవరపుకోట (చైతన్యరథం): కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్న దానికి నిదర్శనమిదే... సుపరిపాలన తొలి అడుగు ప్రశంస పత్రాలు అందజేయడమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వ్యాఖ్యానించారు. బుధవారం లక్కవరపుకోటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ పంపించిన ప్రశంస పత్రాలను కోళ్ల లలితకుమారి తన చేతుల మీదుగా అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్న దానికి నిదర్శనమిదేనని గుర్తు చేస్తూ... తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి యువకుడికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని... నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులందరూ విస్తృతంగా టీడీపీ యాప్‌ను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది : మంత్రి కందుల

పెరవలి (చైతన్యరథం): కుటుంబాలను నిలబెట్టి.. సేవలందించిన వృద్ధులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం కూడా వారికి ప్రాధాన్యత ఇస్తూ ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా పెరవలి మండలం అన్నవరప్పాడులో బుధవారం పలువురు వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నవరప్పాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.2 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే పుష్కరాలకు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రంగినీడి గంగాధరరావు కుమారుడు సత్యనారాయణ (బాబి) ఇటీవల మృతి చెందడంతో గంగాధరరావును, సోదరుడు కట్లయ్యల కుటుంబాలను మంత్రి పరామర్శించారు.

# ఏలూరులో మహా యజ్ఞంలా సాగిన పెన్షన్ల పంపిణీ

ఏలూరు (చైతన్యరథం): అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలను పుష్కలంగా, పారదర్శకంగా చేరవేసేందుకు పటిష్టవంతమైన బృహత్తర ప్రణాళికలతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నామని, పెన్షన్‌దారులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి ఆనందాల్లో భాగస్వాములమవుతున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక 9వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం డివిజన్‌లోని పెన్షన్‌దారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళిన ఎమ్మెల్యే బడేటి చంటి... పెన్షన్ సొమ్ములను వారికి అందించి, భరోసా కల్పించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పేదల సంతోషాల్లో భాగస్వామి అయ్యేవిధంగా కూటమి ప్రభుత్వ పాలన అత్యంత సమర్ధవంతంగా కొనసాగుతోందన్నారు. ప్రజల ఆనందాల్లో తోడుగా నిలవడంతో పాటూ, వారి సంతోషాల్లో పాలుపంచుకునే లక్ష్యంతోనే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్నా తానే స్వయంగా తెలుసుకునేందుకు ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నానన్న ఎమ్మెల్యే చంటి,,, దానిలో భాగంగానే ప్రతినెలా పెన్షన్ల పంపిణీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. పేదల సంక్షేమానికి, రా(ష్టాభివృద్ధికి కూటమి ప్రభుత్వమెప్పుడూ అగ్రతాంబూలం వేస్తుందని స్పష్టం చేశారు.



# చంద్రబాబు సంక్షేమం దేశానికే రోల్ మోడల్ పరిపాలన గొప్ప కేస్ స్టడీ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

- ●76 ఏళ్ల వయసులో రాష్ట్రం కోసం చంద్రబాబు పడుతున్న కష్టం ఇతర ముఖ్యమంత్రుల్ని ఆశ్చర్య పరుస్తోంది
- ●వైసీపీ నేతలు, సానుభూతిపరులు తప్ప కూటమిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు
- ●ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

చిలకలూరిపేట (చైతన్యరథం): దార్శనిక నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తోందని, పథకాల అమల్లో కూటమిప్రభుత్వం జాతీయస్థాయిలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అనుభవంతో కూడిన చంద్రబాబు పనితీరు.. వినూత్నఆలోచనలతో నిండిన పాలనా సంస్కరణలు రాజకీయ, ఆర్థిక, సామాజిక వేత్తలకే కేస్ స్టడీగా నిలుస్తున్నాయని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని పలు గ్రామాలు, వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లు అందచేశారు. తొలుత నాదెండ్ల మండలం గణపవరం, చిరుమామిళ్ల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలుతో కలిసి పింఛన్లు అందించిన ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. అనంతరం చిలకలూరిపేట మండలం పోతవరం, యడ్లపాడు మండలం జాలాది గ్రామాల్లో, పట్టణంలోని 17వ వార్డులో స్వయంగా ఇంటింటికీ వెళ్లి, లబ్ధిదారులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు చెప్పిమరీ ప్రత్తిపాటి పింఛన్ల సొమ్ము అందించారు. చంద్రబాబు పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయి సంతృప్తి..కూటమి పాలనలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని.. వైసీపీ నాయకులు.. ఆపార్టీ సానుభూతిపరుల్లో తప్ప, మిగిలిన వారిలో చంద్రబాబు పాలనపై పూర్తిస్థాయి సంతృప్తి కనిపిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు రాష్ట్ర ప్రయోజనాలకోసం రాజీలేని విధంగా చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తున్నారన్న ప్రత్తిపాటి.. చంద్రబాబు నాయకత్వంలో కూటమిప్రభుత్వమే సుదీర్ఘకాలం అధికారంలో ఉండాలని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. జగన్ ఆర్థిక విధ్వంసం, పాలన వ్యవస్థల నిర్వీర్యం నుంచి కేవలం ఏడాదిన్నరలోనే రా(ష్టాన్ని గట్టెక్కించడం సామాన్య విషయం కాదన్న ప్రత్తిపాటి.. చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడైన నాయకుడి వల్లే ఇది సాధ్యమైందన్నారు. 76 ఏళ్ల వయసులో ఏమాత్రం విశ్రాంతి లేకుండా చంద్రబాబు తక్కువ సమయంలో ఇవన్నీ ఎలా చేస్తున్నాడనే ఆలోచన, ఆశ్చర్యం ఇతర రా(ష్టాల ముఖ్యమంత్రులందరిలో ఉందని ప్రత్తిపాటి తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీకి కట్టుబడిన మంత్రి లోకేశ్.. అంతకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారన్నారు. పొలంపై వచ్చే ఆదాయం కంటే.. పింఛన్ల లబ్దే ఎక్కు ఒక్కో కుటుంబానికి వారికుండే పొలంపై వచ్చే కౌలుసొమ్ము కంటే అధికంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం నుంచి క్రమంతప్పకుండా ప్రతినెలా అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. లోక్‌సభ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాలతో కలిసి పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించడం ఎంతో సంతృప్తిని ఇచ్చినట్టు ప్రత్తిపాటి చెప్పారు.



# కొవ్వూరులో కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత

కొవ్వూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు, నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అందించిన సుపరిపాలనలో తొలిఅడుగు అనే కార్యక్రమంలో భాగంగా ప్రశంసా పత్రాన్ని కార్యకర్తలకు అందజేశారు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. బుధవారం ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో 49 మందికి ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి వారికీ తెలుగుదేశం పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం ప్రశంసపత్రాలు వచ్చాయని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు ఆళ్ళ హరిబాబు, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, చైర్పర్సన్ భావన రత్నకుమారి, పార్లమెంట్ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దాయన రామకృష్ణ, సెక్రటరీ మరపట్ల కళాధర్, టౌన్ టీడీపీ అధ్యక్షులు అర్జిల్ల రామకృష్ణ, సూరపని చిన్ని, బేతిన నారాయణ, సూర్యదేవర రంజిత్, మేకల శ్రీను, బొల్లిన శివ నాగేంద్ర, కాకర్ల శ్రీను, గారపాటి రామచంద్రరావు, దొంగ రామకృష్ణ, పెనుమాక జయరాజు, కొప్పాక కోట్నీస్, కొప్పాక జవహర్, కలగర రంగారావు, ఎరుబండి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# మరో 20 ఏళ్ల పాటు కూటమిదే అధికారం : ఎమ్మెల్యే గోరంట్ల

- ●రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా సరే ఆగని అభివృద్ధి, సంక్షేమం
- ●వైసీపీ పాలనలో అప్పులు తెచ్చి కూడా అభివృద్ధి చేయలేదు
- ●రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది చాలక వైసీపీ దుష్ప్రచారం
- ●ఇచ్చిన ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత కూటమిదే
- ●రప్పా రప్పా అని మేమూ అంటే వైసీపీ వాళ్ళు తిరగగలరా?
- ●జగన్ మళ్ళీ అధికారంలోకి రానేరాడు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయినప్పటికీ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గత వైసీపీ హయాంలో రా(ష్టాన్ని అధోగతి పాలు చేసి, అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. బుధవారం ఉదయం గోరంట్ల తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ హయాంలో 8లక్షల కోట్ల రూపాయల అప్పు తెచ్చి కూడా అభివృద్ధి గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఇక్కడ అమలవుతున్నాయని గోరంట్ల చెప్పారు. ఒకపక్క చంద్రబాబు మరోపక్క లోకేష్ అన్నిచోట్లా తిరుగుతూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని తద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చూస్తున్నారని గోరంట్ల అన్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా సరే, ఎక్కడా అభివృద్ధి సంక్షేమం ఆగడం లేదన్నారు. పెన్షన్లు ఒకరోజు ముందే ఈరోజే ఇచ్చేశామని ఆయన చెప్పారు. తన నియోజకవర్గంలో రూ.70కోట్ల పనులు జరుగుతున్నాయని, సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 3కోట్లు తీసుకొచ్చామని ఆయన తెలిపారు. ఈరోజు 30మందికి 20లక్షల 90వేల రూపాయలకు పైగా చెక్కులు అందించామని గోరంట్ల తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఆరోగ్య కోసం లబ్ధి దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామన్నారు.

**కూటమిపై వైసీపీ దుష్ప్రచారం**

దాదాపు 60రకాల పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే వైసిపి దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వారు ఆకృత్యాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ బెదిరింపులతో పెట్టుబడిదారులు, పరిశ్రమలు రాష్ట్రం నుండి పారిపోయాయని, కేసులుతో అందరినీ వేధించారని, చివరకు అక్రమ కేసులతో చంద్రబాబును అరెస్టు చేయించారని గోరంట్ల పేర్కొంటూ, అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. 175 సీట్లు గెలుస్తానని 11 సీట్లకు ఎందుకు పడిపోయావు అనే ఆలోచన జగన్‌కు ఉందా అని ఆయన ప్రశ్నించారు.

**రప్పా రప్పా అని మేమూ అంటే వైసీపీ వాళ్ళు తిరగగలరా?**

పోలవరం, అమరావతిని జగన్ భ్రష్టు పట్టించారని, తిరుపతిని సైతం భ్రష్టు పట్టించి, ఆస్తులు కొల్లగొట్టారని గోరంట్ల విమర్శించారు. అధికారం లేకున్నా ఆగడాలు ఆగలేదని, రప్పా రప్పా అని కత్తులు పట్టించి, నవ్వుతున్నారని గోరంట్ల ధ్వజమెత్తారు. మేము అధికారంలో ఉన్నాం మేము కూడా రప్పా రప్పా అంటే మీరు రోడ్లపై తిరగగలరా అని గోరంట్ల ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. మళ్ళీ వచ్చేస్తాం అని జగన్ చెప్పుకోవడం వింతగా ఉందని గోరంట్ల పేర్కొంటూ జగన్ మళ్ళీ రానేరాడని, కూటమి కలిసికట్టుగా జగన్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకుంటుందని అన్నారు. టిడిపి బిజెపి, జనసేన కలసి ఉంటాయని, మరో 20ఏళ్ళు కూటమి అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. జగన్ జైలు పక్షి, బెయిల్ పక్షి అని, జగన్ వెళ్ళేది జైలుకే అని ఆయన వ్యాఖ్యానించారు. కార్పొరేషన్ ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరిగే అవకాశం ఉందని గోరంట్ల సూచించారు. ఎన్నికలు జరపడానికి నా వంతు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. గ్రామాలను విలీనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో సరైన రోడ్లు, మౌలిక వసతులు లేవని ఆయన గుర్తుచేసారు. స్థానిక సంస్థలతో పాటు కార్పొరేషన్‌కి ఎన్నికలు జరిపించడానికి కసరత్తు జరుగుతుందన్నారు. పుష్కరాల కోసం సిటీ, అలాగే రూరల్ నియోజకవర్గాలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని, పుష్కరాల పేరుతో రూరల్ నియోజకవర్గానికి అభివృద్ధి జరగాలని నా కోరిక అని గోరంట్ల చెప్పారు. మహాకుంభమేళాకు సహకరించిన విధంగానే పుష్కరాలకు కూడా కేంద్ర సహకారం కూడా చాలా అవసరం అన్నారు. మాస్టర్ ప్లాన్ వేసేటప్పుడు ఇంటర్లింక్ ఉండాలని ప్రతిపాదించాను విలేకరుల సమావేశంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, కడియం మండలం తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంఘం డైరెక్టర్లు పందురి అప్పారావు, దాలిపర్తి వేమన, తలారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం

**◆2026 నూతన సంవత్సరంలో అబివృద్ధి పథంలో మరింతగా ముందుకు : మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. గత వైసీపీ జగన్మోహన్ రెడ్డి చేసిన విధ్వంసం నుంచి వికాసం దిశగా.. నాటి చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా.. నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబునాయుడు తిరిగి గాడిలో పెడుతూ.. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు చదువున్నా ఆర్థిక సాయం, స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం ద్వారా ఉచిత సిలిండర్లు సమర్థంగా అమలు చేశామన్నారు. అన్నాక్యాంటీన్ల పునఃప్రారంభం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు ఇప్పటి వరకూ రూ.50 వేల కోట్లుపైగా వెచ్చించామన్నారు. మత్స్యకార భరోసా, నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం, ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించామన్నారు. గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు, రూ3లక్షల కోట్ల పెట్టుబడులతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ స్థాపన, విశాఖ, తిరుపతి, అమరావతి కేంద్రంగా 3 ప్రాంతాల అభివృద్ధి, సెమీ కండక్టర్ పరిశ్రమలు, స్టీల్ ప్లాంట్‌కు ఊతం, లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, కొత్త జిల్లాల ఏర్పాటువంటివి 2025లోనే పునాదులు పడ్డాయన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆయా సామాజిక వర్గాలను ఆదుకున్న ఘనత కూటమిదేనన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణ, కానిస్టేబుళ్ల నియామకాలు చేపట్టామన్నారు. రోడ్లకు మరమ్మతులు, కొత్త రోడ్ల ఏర్పాటు కూటమికే సాధ్యమైందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు పరుస్తున్నామన్నారు. 2026 నూతన సంవత్సరంలో మరింతగా అబివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.

# యానిమల్ హాస్టల్ పనులు పరిశీలించిన టీడీపీ నేతలు



నందిగామ (చైతన్యరథం): నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సామూహిక పశువుల షెడ్డు (అనిమల్ హాస్టల్) పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నిర్మాణంలో వున్న సామూహిక పశువుల షెడ్డు నిర్మాణ పనులను ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, విజయ డైరీ డైరెక్టర్లులతో కలిసి బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఏడాదిన్నర పాలన అభివృద్ధి సంక్షేమం దిశగా సాగిందన్నారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో, ప్రధానమంత్రి మోదీ సహకారంతొ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ప్రజలందరూ ఇది మంచి ప్రభుత్వం అంటూ కొనియాడుతున్నారని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరిగే విధంగా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు జిల్లా ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ హాస్టల్‌ను విజయ మిల్క్ డైరీ యూనియన్, నరేగా నిధులతో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో యానిమల్ హాస్టల్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టు విజయవంతమైతే, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో అమలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... అనిమల్ హాస్టల్ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సామూహిక పశువుల షెడ్డు పూర్తయితే గ్రామంలోని పాడి రైతులకు పెద్ద ఎత్తున లాభం చేకూరుతుందని, పశువులకు సురక్షిత నివాసంతో పాటు మెరుగైన సంరక్షణ లభిస్తుందని తెలిపారు. పాడి పరిశ్రమను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతుల ఆదాయం పెంపుదలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు.

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీయే కూటమి పనిచేస్తుందన్నారు. ఏడాదిన్నర పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకల పట్ల ప్రజలందరూ ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు.

# దేశంలో ఫించన్ రూ.4వేలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే

**◆ జగ్గయ్యపేటలో ఎమ్మెల్యేలతో కలిసి ఫించన్లు పంపిణీ చేసిన ఎంపీ కేశినేని శివనాథ్**



జగ్గయ్యపేట (చైతన్యరథం): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళుతున్నారు. దేశంలోనే అత్యధికంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ కింద రూ.4వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు సీఎం చంద్రబాబు పెంపుదల చేశారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి మండలంలోని భీమవరం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ప్రతి పెన్షన్ దారుని ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ప్రజల పట్ల సేవాభావంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ముందు వుంటామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులోనే వుంటామని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ "సమాజంలోని ప్రతి బలహీన వర్గానికి ప్రభుత్వం అండగా ఉంది. ప్రజల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# పామర్రులో పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



పామర్రు (చైతన్యరథం): బాపూజీపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమంలో వర్ల కుమార్ రాజా, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, వడ్డెర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగుతున్న భాష్యం ప్రవీణ్ కుమార్ పర్యటన



పెదకూరపాడు (చైతన్యరథం): ప్రజా సమస్యలే పరిష్కారంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ చేపట్టిన 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుంది. బుధవారం పర్యటనలో భాగంగా ఆయన అచ్చంపేట మండలం అంబడిపూడిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆయన సంబధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు ప్రజల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత కావాలని అధికారులు సైతం సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపించాలన్నారు. కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తితో ఉన్నారని, రానున్న రోజుల్లో ప్రభుత్వం అమలు చేయబోతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజలకు వివరించారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు భరోసాగా నిలుస్తున్నాయని, అభివృద్ధి సంక్షేమం విషయంలో సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని 2 వార్డ్ సీతయ్యనగర్ నందు బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. పలువురు వృద్ధులకు ఆయన స్వయంగా పింఛన్లు అందజేశారు. సూపర్ సిక్స్ హామీలన్నీ కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర శ్రీనివాస్ రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా అందజేత



బాపట్ల (చైతన్యరథం): కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు అనుకోని ప్రమాదంలో మృతి చెందితే మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు పార్టీ రూ.5 లక్షల ప్రమాద బీమా అందజేస్తుందని... కార్యకర్తలకు బీమా అందిస్తున్న పార్టీ దేశంలో ఎక్కడ లేదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వ్యాఖ్యానించారు. బుధవారం బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన యంపరాల ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. పార్టీ సభ్యత్వం ఉన్న ఆంజనేయులు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీది అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని పసుపు సైన్యం సంక్షేమం కోసం వందల కోట్లు వెచ్చించిన తెలుగుదేశం పార్టీ వంద రూపాయలతో టీడీపీ సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిందని అన్నారు. కార్యకర్తలు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

# సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

## కార్యకర్తలకు మంత్రి నారాయణ పిలుపు




నెల్లూరు, (చైతన్యరథం): ఇచ్చిన సంక్షేమాన్ని ,చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుని వెల్లాలని పార్టీ క్యాడర్ కు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. సిటీ నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగులో చురుగ్గా పనిచేసిన 169 మంది ఉత్తమ కార్యకర్తలను క్యాంపు కార్యాలయంలో అభినందించారు. యువనేత నారా లోకేష్ దస్తూరితో వచ్చిన ప్రశంసా పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజాసేవలో ముందున్న కార్యకర్తలకు పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు .పార్టీ బలోపేతానికి పనిచేసే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రతీ కార్యకర్తా సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండాలన్నారు. డ్రైన్లు, ఎండ్ టు ఎండ్ రోడ్లు జూన్ కల్లా పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నామన్నారు. సూపర్ సిక్స్‌ని సూపర్ సక్సెస్ చేసామన్నారు. ప్రజాసేవతోనే విమర్శలను తిప్పికొడదామన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటే ప్రజలు మనతో ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ నుంచి ప్రశంసలు అందటంతో టీడీపీ క్యాడర్ ఫుల్ జోష్లో ఉంది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మాజీ జెడ్పిటీసీ విజేతరెడ్డి, డివిజన్ల నేతలు పాల్గొన్నారు.

# కార్యకర్తల కోసం పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు వెల్లడి



బాపట్ల, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా రూ.100/- లతో సభ్యత్వ నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన యంపరాల ఆంజనేయులు మరణించగా వారికి తెలుగుదేశం పార్టీ రూ.5 లక్షలు ప్రమాద బీమా పత్రం యంపరాల ఆంజనేయులు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీది అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగం పసుపు సైన్యం సంక్షేమం కోసం వందల కోట్లు వెచ్చించిన తెలుగుదేశం పార్టీ వంద రూపాయలతో టీడీపీ సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిందని అన్నారు. కార్యకర్తలు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.



ఆత్మకూరు నియోజకవర్గం ఏ ఎస్ పేట మండల కేంద్రంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభో కార్యక్రమాలలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి నం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు బీద రవిచంద్రతో కలిసి పాల్గొన్నారు.

# పాఠశాలకు కంప్యూటర్ విరాళం

సీతారామపురం, చైతన్యరథం): సీతారామపురం మండలం, ఓగూరువాండ్లపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ చేతుల మీదుగా, యువ నాయకులు కుర్రా రత్తయ్య ఆధ్వర్యంలో రూ.85,000 విలువైన కంప్యూటర్ సిస్టమ్ ప్రింటర్‌ను పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ కంప్యూటర్ సామాగ్రిని విద్యార్థుల విద్యా అవసరాల కోసం సమర్థవంతంగా వినియోగించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.



దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి లోకేష్ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును కలిసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారి తండ్రిగారైన మాలేపాటి సుబ్బానాయుడు గారితో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని, ఎన్నికల ముందు ఆయన తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను ఇంటూరి నాగేశ్వరరావు

# మార్కాపురం జిల్లా బోర్డు ఏర్పాటు

మార్కాపురం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సేవల అందుబాటును లక్ష్యంగా పెట్టుకుని ఈరోజు నుంచి మార్కాపురాన్ని నూతన జిల్లాగా అధికారికంగా ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో గిద్దలూరు నియోజకవర్గం కూడా మార్కాపురం జిల్లాలో అంతర్భాగంగా చేరింది. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని గిద్దలూరు పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా బోర్డును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ, నూతన జిల్లా ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, సులభంగా అందుతాయని తెలిపారు. భూ సమస్యలు, రెవెన్యూ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో స్థానిక ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. నూతన జిల్లాగా మార్కాపురం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని నూతన జిల్లా ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంఘం జిల్లా అధ్యక్షుడు వైపి రంగయ్య ఉపాధ్యక్షుడు వెంకటరామయ్య, వీఆర్వోలు తాసిల్దార్ సిబ్బంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే కాకర్ల ఔదార్యం

## అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి చేయూత

సీతారామపురం, (చైతన్యరథం): సీతారామపురం మండలం, సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముంత సాలమ్మ పక్షవాతానికి గురై ప్రస్తుతం మంచానికే పరిమితమై తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న విషయం సీతారామపురం మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు తెలియపరిచారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.25,000/- నగదు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వం తరఫున అందవలసిన ప్రతి సంక్షేమ పథకం అర్హత ప్రకారం అందేలా చూస్తానని భరోసా కల్పించి, సాలమ్మకు పెన్షన్ మంజూరు చేయించి, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణం

## మంత్రి సవిత, ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు, సుపరిపాలనలో తొలి అడుగులో విశేష సేవలకు గుర్తింపు



పెనుకొండ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, పార్టీకి ఊపిరి అని మంత్రి సవిత అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విశేష సేవలు అందించిన ఉత్తమ కార్యకర్తలను గుర్తిస్తూ, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రశంసాపత్రాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన 151 మందికి మంత్రి సవిత ప్రశంసాపత్రాలను అందజేశారు.

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు, రా(ష్టానికి శ్రీరామరక్షగా మారిందని, తెలుగుదేశం పార్టీకి తరిగిపోని ఆస్తి కార్యకర్తలేనని మంత్రి సవిత స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా మరింత స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండి, తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

పెనుకొండ, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం మోదా పంచాయతీ గ్రామంలో జలజీవన్ పథకం లో భాగంగా 36 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టబోయే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత భూమిపూజ చేశారు.

## ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించి ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన వారికి చేసిన మడకశిర శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి అభినందన పత్రాలను పంపిణీ చేశారు.



## ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

పుట్టపర్తి , (చైతన్యరథం): పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయి ఆరామంలో ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ఉచితంగా ఏర్పాటు చేసిన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్క పట్నం మండలానికి చెందిన 250 మంది మహిళలకు ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. అనంతరం 2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్ కట్ చేశారు.




## అంగన్‌వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

కొత్తచెరువు, (చైతన్యరథం): అప్పలవాండ్లపల్లి లో అంగన్వాడి సెంటర్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో చిన్నారులు ఎవరు లేకపోవడంతో అక్కడున్న అంగన్వాడీ కార్యకర్త జ్యోతిబాయ్‌ని అడిగారు. అంగన్వాడి టీచర్ స్వర్ణలత రాకపోవడంతో హాజరపట్టీలో సంతకాలు లేకపోవపోవడాన్ని ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్ కు పిల్లలు లేకుండా మీరు జీతాలు తీసుకొని ఇక్కడికి రాకుండా ఉంటే ఎలా అని ప్రశ్నించారు దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సాలెక్క గారి వాణి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, సర్పంచ్ రవి, కిష్టప్ప, సింగల్ విండో అధ్యక్షులు శంకరయ్య , టీడీపీ నాయకులు మురళి ,కృష్ణారెడ్డి, పుట్టపర్తి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు, కమిషనర్ క్రాంతి కుమార్ ఎంపీడీవోలు నటరాజ్, నాగేశ్వర్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు అంబులెన్స్ రమేష్, సోమశేఖర్ రెడ్డి, శంకర్, రామారావు, గంగాధర నాయుడు, సురేష్ చౌదరి కూటమి పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెస్ రాజు

మడకశిర, చైతన్యరథం): మడకశిరలో ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభించిన మడకశిర శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆర్డీవో ఆనంద్ కుమార్, జేసీ మౌర్య భరద్వాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్కలింగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజా, అన్ని మండలాల సింగల్ విండో అధ్యక్షులు, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాయలసీమలో జలకళ

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

పుట్టపర్తి, (చైతన్యరథం): ఎడారి ప్రాంతమైన రాయలసీమ ప్రాంతానికి పూర్తిగా జలకల రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక కృషితోనే సాధ్యమైందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం బండ్లపల్లి పంచాయతీలోని నారాయణపురం ,అప్పలవాండ్లపల్లి ,గౌనికుంటపల్లి , పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా వృద్ధులకు వితంతు వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామాల్లో ప్రజలు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పింఛన్ల పంపిణీ తో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం లో జనవరి 1 తేదీ కంటే ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ తో గ్రామాల్లో ఉన్న ప్రజలకు నూతన సంవత్సర 2026 వేడుకలు ప్రారంభమయ్యాయనీ నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతాల్లో నీటి కళ వచ్చిందన్నారు. ఈ ఐదేళ్లలో కూటమి ప్రభుత్వం లో నియోజవర్గం లోని అన్ని చెరువులకు కృష్ణా జలాలతో నింపుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమాన స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెద్ద ఎత్తున సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన రా(ష్టాలు ఏవి లేవని ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. పెన్షన్లు రెట్టింపు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సహాయం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు



అందజేస్తున్నామని ప్రజలకు వెల్లడించారు. ఈ ఏడాది 2025 కు వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు.

# కొత్త సంవత్సరం వేళ.. రాజస్థాన్‌లో కలకలం!

## భారీగా పట్టుబడిన పేలుడు పదార్థాలు



నూతన సంవత్సరం వేళ రాజస్థాన్లో పెద్దఎత్తున పేలుడు పదార్థాలు లభ్యం కావడం కలకలం రేపింది. ఓ కారులో 150 కిలోల అమ్మోనియం నైట్రేట్, ఇతర పేలుడు పదార్థాలను తరలిస్తుండగా పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ కారులో నిందితులు పేలుడు పదార్థాలు తరలిస్తున్నట్లు టోంక్ జిల్లా పోలీసులకు నిఘావర్గాల నుంచి సమాచారం అందింది. ఈ క్రమంలోనే బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ అనుమానాస్పద కారులో తనిఖీలు నిర్వహించారు. వాహనంలో యూరియా సంచుల్లో 150 కిలోల అమ్మోనియం నైట్రేట్ నింపి ఉంచినట్లు గుర్తించారు. అదేవిధంగా 200 కాట్రిడ్జ్, ఆరు కట్టల (1,100 మీటర్లు) సేఫ్టీ ఫ్యూజ్ వైర్ స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేశారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వారిని బూంది జిల్లాకు చెందిన సురేంద్ర పట్వా, సురేంద్ర మోచీలుగా గుర్తించారు.

ఈ పేలుడు పదార్థాలను బూంది నుంచి టోంక్కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ పేలుడు పదార్థాలను ఎక్కడినుంచి సేకరించారు? చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వినియోగించాలనుకున్నారా? తదితర వివరాలను రాబట్టే దిశగా దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.



# కళ్లు చెదిరేలా నోట్ల కట్టలు ఒళ్లు గగుర్పొడిచేలా వజ్రవైడూర్యాలు

## మనీ లాండరింగ్ కేసులో ఈడీ దాడికి చిక్కిన అక్రమ సొత్తు

మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీలోని ఓ ఇంట్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ నిర్వహించిన సోదాల్లో భారీ మొత్తంలో నగదు, ఆభరణాలు లభ్యమయ్యాయి. ఓ సూట్కేసులోనే రూ.8.80 కోట్ల విలువైన బంగారు, వజ్రాభరణాలు ఉండటం గమనార్హం. వీటితోపాటు రూ.కోట్లాది. విలువైన ఆస్తులకు సంబంధించిన దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. హరియాణాకు చెందిన ఇందర్‌జిత్ సింగ్ యాదవ్ పలు కేసుల్లో నిందితుడు. యూఏఈ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న అతడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 30న ఢిల్లీలోని సర్వప్రియా విహార్ ఉన్న ఇందర్ జిత్ సన్నిహితుడి నివాసంలో ఈడీ సోదాలు మొదలు పెట్టింది. భారీ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు గుర్తించింది. బుధవారం ఉదయం బ్యాంకు అధికారులను రప్పించి.. మెషిన్లతో నగదు లెక్కింపు మొదలు పెట్టారు. ఇప్పటివరకు రూ.5.12 కోట్ల నగదు లెక్కించగా.. సూట్కేసులో రూ.8.80 కోట్ల విలువైన బంగారు, వజ్రాభరణాలు ఉన్నట్లు అంచనా వేశారు. మరో బ్యాగులో చెక్ బుక్కు, రూ.35 కోట్ల విలువైన ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు..దోపిడీ, ప్రైవేటు ఫైనాన్సర్ల కోసం సెటిల్మెంట్లు, బెదిరింపు చర్యలకు సంబంధించి ఇందర్ జిత్ యాదవ్పై హరియాణా, ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు 14 ఎఫ్ ఐఆర్ లు నమోదు చేశారు. దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసిన ఈడీ.. ఆయా రాష్ట్రాల్లో పది చోట్ల ఇటీవల సోదాలు నిర్వహించింది. బెదిరింపు, అక్రమ కార్యకలాపాలతో వచ్చిన డబ్బుతో ఇందరజిత్ ఖరీదైన భవనాలు, లగ్జరీ కార్లు కొనుగోలు చేసినట్లు గుర్తించింది.

# మలుపు తిరిగిన హిజాబ్ వివాదం

## నితీష్ నిర్వాకంతో నియామక పత్రం ఉన్నా ఉద్యోగంలో చేరని వైద్యురాలు




ఇటీవల బీహార్లో జరిగిన ఉద్యోగ నియామక పత్రాల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఓ వైద్యురాలి హిజాబ్‌ను తొలగించడంపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఆ ఘటనతో ఇబ్బందిపడిన వైద్యురాలు నుస్రత్ పర్వీన్ ఇంకా విధుల్లో చేరలేదని స్థానిక అధికారులు వెల్లడించారు. నియామక పత్రాలు అందుకున్న వైద్యులు పోస్టింగ్లో చేరడానికి ఇచ్చిన డెడ్లైన్ నేటితో ముగుస్తుందని.. సబల్పూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధుల్లో చేరాల్సిన ఆమె నుంచి ఎటువంటి సమాచారం లేదని అధికారులు వెల్లడించారు. ఈ రోజు రిపోర్టు చేయకపోతే ఆమె అపాయింట్మెంట్‌ను రద్దు చేయాల్సి ఉంటుందన్నారు. కాగా హిజాబ్ వివాదం తర్వాత పర్వీన్ కుటుంబం పట్నా నుంచి కోల్కతాకు మారినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇటీవల పట్నాలో జరిగిన ఓ కార్యక్రమంలో నుస్రత్ పర్వీన్ అనే వైద్యురాలికి నీతీశ్ ఆయుష్ సర్టిఫికెట్ను అందజేశారు. సర్టిఫికెట్ను చేతికిచ్చిన ఆయన.. డాక్టర్ ముఖంపై ఉన్న హిజాబ్ను కొంతమేర తొలగించారు. సీఎం చర్యకు మహిళ స్పందించనప్పటికీ.. నిశ్చేష్టురాలై చూస్తూ ఉండిపోయింది. ఈ వీడియో నెట్టింట వైరల్గా మారడంతో.. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు నీతీశ్ చర్యను తీవ్రంగా ఖండించారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఒడిశా పూరీ తీరంలో ప్రముఖ శా-పూరీ జగన్నాథుని రూపాన్ని ఇసుకతో అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ స ఏడాదిలో అందరిపై పూరీ జగన్నాథుని కటాక్షం ఉండాలని ఆకాంక్షించారు.

# చైనా ప్రకటనపై కాంగ్రెస్ ఆందోళన

## దీనిపై ఎన్డీఏ స్పష్టత ఇవ్వాలని డిమాండ్



భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల నివారణకు తామే మధ్యవర్తిత్వం నడిపామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన ప్రకటనను భారత ప్రభుత్వ వర్గాలు ఖండించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ కాంగ్రెస్ స్పందించింది. చైనా ప్రకటన ఆందోళన కలిగిస్తోందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణలను తానే ఆపానని చాలాసార్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకున్నారు. పలు అంతర్జాతీయ వేదికలపై ఇప్పటివరకు 65 సార్లు ఆ మాట అన్నారు. అయినా ప్రధాని మోదీ మాత్రం మౌనం వీడటం లేదు. ఇక ఇప్పుడు చైనా విదేశాంగ మంత్రి అదే ప్రకటన చేశారు. ఇవన్నీ ఆందోళనకర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని పేర్కొన్నారు.



# తాగి తూలితే ఇంటికి దిగబెడతాం..నూసెన్స్ చేస్తే తాట తీస్తాం!

## న్యూ ఇయర్ వేడుకలో ముందు జాగ్రత్తగా కర్ణాటక సర్కారు నిర్ణయం

నూతన సంవత్సర వేడుకల్లో మునిగిపోయి మితిమీరి మద్యం సేవించినవారితో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారిని వారి ఇళ్ల దగ్గర దింపుతామని రాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర వెల్లడించారు. బెంగళూరు పోలీసులు ఈ బాధ్యతలు చూసుకుంటారని చెప్పారు. ప్రతి ఒక్కరిని ఇంటివద్ద వదలడం వీలుకాదు కాబట్టి.. మత్తు దిగేవరకు వారిని ఉంచడానికి 15 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. తాగినమైకంలో అసభ్యంగా ప్రవర్తించేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బార్లు, పబ్లలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఇక్కొన్ని జిల్లాలతో సమస్య లేదు కానీ.. రద్దీ ఎక్కువగా ఉండే బెంగళూరు, మైసూర్, హుబ్బళి, బెలగావి, మంగళూరులో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశాం, అని చెప్పారు. ఈ ఏర్పాట్లపై ఇప్పటికే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అప్డేట్ ఇచ్చారు. ఇట్రాఫిక్, మహిళల భద్రతను దృష్టిపెట్టుకొని బెంగళూరు వ్యాప్తంగా 20 వేలమంది పోలీసు సిబ్బందిని మోహరించాం. వారిలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన మహిళా బృందం కూడా ఉంది. అలాగే ఆధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నామని అని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగిన వారికి ఉచిత రవాణా సేవలు అందించనున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ఫాం వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) తెలిపిన సంగతి తెలిసిందే. దీనికోసం క్యాబ్లు, ఆటోలు, ఈవీ బైక్ లు కలిపి మొత్తం 500 వాహనాలను సిద్ధం చేసినట్లు పేర్కొంది.

చైతన్యరథం

# 2026కు ఘనంగా స్వాగతం..

**కొత్త సంవత్సరానికి వెల్కమ్ చెప్పిన న్యూజిలాండ్**

ఈ ప్రపంచం మరో కొత్త ఏడాదిని ఆహ్వానించడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే న్యూజిలాండ్ దేశం కొత్త సంవత్సరం 2026ను ఘనంగా ఆహ్వానించింది. అక్లాండ్‌లో భారీ సంబరాలతో న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి. దేశంలోనే ఎత్తైన ్కస్కై టవర్ిౕ వేదికగా బాణాసంచా కాల్చి న్యూజిలాండ్ వాసులు సంబరాలు చేసుకున్నారు. నూతన సంవత్సరాన్ని ముందుగా స్వాగతించే దేశాలలో న్యూజిలాండ్ రెండో స్థానంలో ఉంటుంది. భారత కాలమానం ప్రకారం.. సాయంత్రం 4:30 గంటలకు న్యూజిలాండ్.. జనవరి 1, 2026లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ కంటే ముందు పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి అనే ద్వీప దేశం నూతన సంవత్సరాన్ని స్వాగతించింది.



భారత కాలమానం ప్రకారం.. సాయంత్రం 3:30 గంటలకు కిరిబాటి న్యూ ఇయర్‌లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ తర్వాత ఆస్ట్రేలియాలో కొత్త సంవత్సరం సంబరాలు మొదలవుతాయి. భారత కాలమానం ప్రకారం.. సాయంత్రం 6:30 గంటలకు ఆస్ట్రేలియాలో న్యూ ఇయర్ మొదలవుతుంది. ఆ తర్వాత వరుసగా జపాన్, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, తైవాన్, చైనా, మంగోలియా తదితర దేశాల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమవుతాయి.



# అతడిని నేను చంపలేదు..

**వీడియో విడుదల చేసిన హాదీ హత్యకేసు నిందితుడు**

భారతదేశ వ్యతిరేకి, బంగ్లాదేశ్ విద్యార్థి నేత ఒస్మాన్ హాదీ హత్య కేసు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చకు దారితీస్తోంది. హాదీ హత్యకేసు నిందితుడు ప్రస్తుతం భారత్‌లోనే తలదాచుకుంటున్నాడని బంగ్లా నేతలు, పోలీసులు ఆరోపిస్తున్నారు. అయితే అవన్నీ అవాస్తవాలని హాదీ హత్యకేసు నిందితుడు ఫైసల్ కరీమ్ మసూద్ తేల్చి చెప్పాడు. తాజాగా ఫైసల్ ఓ వీడియోను విడుదల చేసి తాను దుబాయ్‌లో ఉన్నట్టు పేర్కొన్నాడు. హాదీతో నాకు కేవలం వ్యాపార సంబంధాలు మాత్రమే ఉన్నాయి. ప్రభుత్వ కాంట్రాక్టుల కోసమే నేను అతడికి రాజకీయ విరాళాలు ఇచ్చాను. అతడిని చంపాల్సిన అవసరం నాకు లేదు. ఈ కేసులో నన్ను ఇరికించాలని చూస్తున్నారు. అందుకే ప్రాణభయంతో దుబాయ్‌కు పారిపోయి వచ్చా. ఈ హత్య వెనుక జమాతే ఇస్లామీ పార్టీకి చెందిన విద్యార్థి విభాగం హస్తం ఉంది  అని ఫైసల్ కరీమ్ తేల్చి చెప్పాడు. డిసెంబర్ 12వ తేదీన హాదీపై దాడి జరిగిన తర్వాత ఫైసల్, ఆలంగీర్ షేక్ వంటి నిందితులు దేశం దాటి పారిపోయారని బంగ్లా పోలీసులు గుర్తించారు. మేఘాలయ గుండా భారత్‌లోకి ప్రవేశించి అక్కడే తలదాచుకుంటున్నారంటూ ఢాకా పోలీసులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను భారత భద్రతా దళాలు, మేఘాలయ పోలీసులు తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సరిహద్దు దాటి ఎవరూ భారత్‌లోకి రాలేదని, బంగ్లాదేశ్ పోలీసులు ప్రజలను తప్పుదారి పట్టిం చేందుకే నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

## కశ్మీర్‌పై వెనక్కి తగ్గం..

**పహల్గాం సూత్రధారి సైఫుల్లా కసూరి వార్నింగ్**

లార్: హహల్గాం ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి, లష్కరే తొయిబా (్రామ) అగ్రనేత సైఫుల్లా కసూరి మరోసారి భారత్‌పై విషం కక్కాడు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌లోని ఉగ్రస్థావరాలు నేలమట్టం కావడాన్ని అంగీకరిస్తూనే, భారత్ చాలా పెద్ద తప్పుచేసిందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. కశ్మీర్ మిషన్‌పై తమ గ్రూప్ వెనక్కి తగ్గేది లేదని పునరుద్ఘాటించాడు. హాఫీజ్ సయీద్ సారథ్యంలోని లష్కరే గ్రూప్‌కు డిప్యూటీ చీఫ్‌గా సైఫుల్లా కసూరి ఉన్నాడు. లష్కరే కార్యకర్తలు, సానుభూతిపరులతో జరిగిన ఒక సమావేశంలో సైఫుల్లా ఈ వ్యాఖ్యలు చేశాడు.

# పుతిన్ నివాసంపై దాడి..వీడియో విడుదల

ఉక్రెయిన్‌తో ఘర్షణలను ముగించే దిశగా ప్రయత్నాలు జరుగుతోన్న సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై దాడికి యత్నం జరిగింది. 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను ఉక్రెయిన్ ప్రయోగించిందని రష్యా విదేశాంగశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఆ దృశ్యాలు విడుదలయ్యాయి. రష్యా రక్షణశాఖ వాటిని బయట పెట్టింది. ఈ వీడియో ప్రారంభంలో కూలిన డ్రోన్ ఒకటి కనిపిస్తోంది. నోవ్ రోడ్ ప్రాంతంలో పుతిన్ వ్యక్తిగత నివాసంపై ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారుజామున డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిందని రష్యా వెల్లడించింది. దీనిని ఉగ్రదాడిగా పేర్కొంది. ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్లను అన్నింటినీ నిర్వీర్యం చేశామని, నివాసానికి ఎటువంటి నష్టం కలగలేదని పేర్కొంది. ఉక్రెయిన్‌పై సరైన సమయంలో దాడిచేసే హక్కు తమకు ఉందని, శాంతి చర్చలకు విఘాతం కలిగించే దాడి అని విదేశాంగ శాఖ మంత్రి లావ్రోవ్ హెచ్చరించారు. అయితే ఈ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ఖండించింది.



ఇదంతా అవాస్తవమని పేర్కొనింది. కాగా.. అధ్యక్షుడి నివాసాన్ని లక్ష్యంగా చేసుకున్నారనే నివేదికలు తీవ్ర ఆందోళన కలిగించాయని భారత ప్రధాని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఘర్షణలకు ముగింపు పలకడం, శాంతి సాధనకు ప్రస్తుతం కొనసాగుతోన్న దౌత్య ప్రయత్నం అత్యంత ఆచరణీయ మార్గమని సూచించారు.

# భారతీయులకు అమెరికా కీలక సూచనలు

అమెరికా అనుసరిస్తోన్న కఠిన విధానాలతో భారతీయులతో సహా ఇతర దేశాలకు చెందిన వలసదారులు ఇబ్బందులు పడుతున్నారు. సోషల్ మీడియా వెట్టింగ్, ఇతరత్రా నిబంధనలతో ఇప్పటికే హెచ్-1బీ, హెచ్-4 వీసా అపాయింట్‌మెంట్లు ఆలస్యమవుతుండటంతో భారతీయుల పరిస్థితి గందరగోళంగా మారింది. ఈ నేపథ్యంలో అమెరికాలో ఉండే భారతీయులకు అక్కడి ప్రభుత్వం కీలక హెచ్చరికలు జారీ చేసింది. అమెరికఅగ్రరాజ్య చట్టాలను ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు, జరిమానాలు తప్పవని హెచ్చరించింది. అక్రమ వలసలు అడ్డుకోవడానికి, తమ సరిహద్దులను, పౌరులను రక్షించుకోవడానికి ట్రంప్ యంత్రాంగం కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా ఎంబసీ ట్వీట్ చేసింది. ఇది ఇలా ఉండగా.. హెచ్-1బీ వీసాల జారీ ప్రక్రియలో కీలక మార్పులు చేపట్టాలని నిర్ణయించిన అమెరికా..తాజాగా అందుకు సంబంధించిన నిబంధనలను ప్రకటించింది. ఈ మేరకు వీసా కేటాయింపుల విధి విధానాలను యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్.. ఫెడరల్ రిజిస్టర్‌లో పేర్కొంది. ఈ కొత్త పద్ధతి 2026 ఫిబ్రవరి 27 నుంచి అమల్లోకి రానుంది. 2027 ఆర్థిక సంవత్సరం హెచ్-1బీ క్యాప్ రిజి(స్ట్రేషన్ సీజన్‌కు ఇది వర్తించనుంది. ఈ కొత్త విధానంలో ఇప్పుడు



ఉన్నట్లుగా ర్యాండమ్‌గా హెచ్-1బీ వీసాలు జారీ చేయరు. దీని ప్రభావం అనేక మంది వలసదారులపై పడనుంది. ఈ వీసాను అత్యధిక వేతనాలు, అధిక నైపుణ్యాలు ఉన్న వ్యక్తులకు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక, తక్కువ జీతం లేదా ఎంట్రీ లెవల్ ఉద్యోగులకు వీసా ఎంపిక ప్రక్రియలో తక్కువ ప్రాధాన్యం ఉండనుంది. ఈ కొత్త రూల్ కోసం హెచ్-1బీ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలను అమెరికా కార్మిక శాఖ క్రమబద్ధీకరించింది.

# భారత్-పాక్ యుద్ధం మధ్యవర్తిత్వంపై చైనా వ్యాఖ్యలు

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా.. భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ ఆక్రమిత ప్రాంతలపై దాడి చేసింది. ఇది భారత్-పాక్  మధ్య కాల్పులకు దారితీసింది. ఆ పరిస్థితులు యుద్ధానికి తెరలేపాయి. ఆ సమయంలో మధ్యవర్తిత్వం ద్వారా యుద్ధం జరగకుండా తామే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో వ్యాఖ్యానించారు. దీనిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ  స్పందించి.. కాల్పుల విరమణపై ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కౌంటర్ ఇచ్చారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి.. ఇటీవల ఇదే అంశంపై కీలక ప్రకటన చేశారు. మే నెలలో భారత్ - పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో తామే మధ్యవర్తిత్వం వహించి ఆపామని వాంగ్ యి చెప్పుకొచ్చారు. భారతదేశం-పాకిస్థాన్ మధ్య జరిగిన కాల్పుల ఘటన సహా అనేక ప్రపంచ సంఘర్షణలలో చైనా మధ్యవర్తిత్వం వహించి సమస్యలను పరిష్కరించిందని ఆ దేశ విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. వాంగ్ యి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బీజింగ్‌లో అంతర్జాతీయ పరిస్థితి, చైనా విదేశీ సంబంధాలపై ఓ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాంగ్ యి మాట్లాడుతూ.. 'ఇటీవల ప్రపంచంలో ఘర్షణలు, అస్థిరత బాగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే శాశ్వత శాంతిని నెలకొల్పేందుకు న్యాయమైన నిర్ణయాన్ని తీసుకున్నాం. సమస్య ఎక్కడ ఉందో.. వాటి మూలలను





వెతికి పరిష్కరించడపై దృష్టి పెట్టాం. ఉత్తర మయన్మార్, కంబోడియా-థాయిలాండ్, పాలస్తీనా-ఇజ్రాయెల్‌తో పాటు ఇరాన్ అణు సమస్యతో సహా ఇతర ప్రపంచ సంఘర్షణలకు బీజింగ్ శాంతి సంధాన కర్తగా నిలిచింది' అని ఆయన అన్నారు. ప్రస్తుతం.. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# క్రీడాలోకంలో యువ సంచలనాలు



భారత క్రీడా చరిత్రలో 2025 సంవత్సరం ఓ మైలురాయిగా నిలిచింది. సీనియర్లు తమ స్థాయిని చాటుతూనే ఉన్నప్పటికీ.. ఈ ఏడాది మాత్రం భయాన్ని తెలియని యువతరమే ప్రపంచ క్రీడా వేదికలను శాసించింది. క్రికెట్ పిచ్ నుంచి చెస్ బోర్డు వరకు.. భారత త్రివర్ణ పతాకాన్ని అంతర్జాతీయ వేదికలపై గర్వంగా ఎగరవేశారు. 2025లో భారత యువ క్రీడాకారులు సాధించిన చారిత్రక విజయాలు ఒకసారి చూద్దాం.







**వండర్ వేవ్.. వైభవ్ సూర్యవంశీ**

పాలబుగ్గల పసితనమే పోని 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(ఋఆఏఋజ ాఆఏఋఋఅఖ ). క్రికెట్ ప్రపంచాన్ని గజగజలాడించాడు. ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించిన వైభవ్, గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లో శతకం బాది టీ20 క్రికెట్‌లో అతి పిన్న వయసు సెంచరీ హీరోగా నిలిచాడు. అండర్-19 వన్డేల్లో 52 బంతుల్లో 143 పరుగులతో వేగవంతమైన సెంచరీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 61 బంతుల్లో 108 పరుగులు.. తాజాగా విజయ్ హజారే ట్రోఫీలో 33 బంతుల్లో సెంచరీ.. ఇలా రికార్డుల వరద పారించాడు. ఈ ప్రతిభకు గాను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారంతో సత్కరించారు.

**'యువరాణి'.. దివ్య దేశ్‌ముఖ్**

64 గడుల ఆటలో భారత సత్తాను చాటుతూ 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచకప్-2025ను గెలుచుకుంది. జార్జియాలో జరిగిన ఆల్ ఇండియన్ ఫైనల్లో కొనేరు హంపిని ఓడించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఈ విజయంతో గ్రాండ్ మాస్టర్ హోదా సాధించిన నాలుగో భారత మహిళగా చరిత్రకెక్కింది.

**స్క్వాష్‌లో.. అనహత్ సింగ్**

17 ఏళ్ల అనహత్ సింగ్(ాఆఋఖఞ్ ాఋఅన్రప్ర) స్క్వాష్‌లో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇండియన్ ఓపెన్, ఇండియన్ టూర్ ఫైనల్స్‌లో అనుభవజ్ఞురాలైన జోష్నా చినప్పాను మూడు సార్లు ఓడించింది. చెన్నైలో జరిగిన స్క్వాష్ వరల్డ్ కప్‌లో భారత్‌కు తొలి స్వర్ణం అందించడంలో కీలక పాత్ర పోషించింది.

**పారా ఆర్చరీలో స్వర్ణ చరిత్ర.. శీతల్ దేవి**

చేతులు లేకుండానే బాణాన్ని ఎక్కుపెట్టే అసాధారణ ప్రతిభ గల శీతల్ దేవి, గ్వాంగ్జూలో జరిగిన వరల్డ్ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించి ప్రపంచాన్ని కదిలించింది. టర్కీకి చెందిన ప్రపంచ నంబర్‌వన్ ఒజ్నూర్ కూర్ గిర్డీపై 146-143తో విజయం సాధించింది. వ్యక్తిగత స్వర్ణంతో పాటు టీమ్‌లో రజతం, మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్యం కూడా గెలుచుకుంది.

**జావెలిన్‌లో కొత్త ఆశ.. సచిన్ యాదవ్**

టోక్యో వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 25 ఏళ్ల సచిన్ యాదవ్ 86.27 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో నాలుగో స్థానంలో నిలిచాడు. పతకం దక్కకపోయినా.. ప్రపంచ స్థాయి పోటీల్లో భారత్ నిలకడగా ఉంటుందన్న నమ్మకాన్ని పెంచాడు.

**షూటింగ్ సంచలనం.. సమ్రాట్ రాణా**

కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో సమ్రాట్ రాణా 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించాడు. ఒలింపిక్ పిస్టల్ ఈవెంట్‌లో వ్యక్తిగత ప్రపంచ టైటిల్ సాధించిన తొలి భారతీయుడిగా రికార్డులకెక్కాడు.

**వరల్డ్ కప్ ఫైనల్‌లో షెఫాలి హవా**

మహిళల వన్డే వరల్డ్‌కప్-2025 ఫైనల్లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో షఫాలి వర్మ 78 బంతుల్లో 87 పరుగులు చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో అర్ధశతకం చేసిన అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచి భారత్‌కు తొలి మహిళల వరల్డ్ కప్‌ను అందించింది.

**ట్రాక్‌పై మెరుపు.. అనిమేశ్ కుజూర్**


భారత స్ప్రింటింగ్‌కు కొత్త ఊపునిచ్చాడు అనిమేశ్ కుజూర్. గ్రీస్‌లో జరిగిన డ్రోమియా ఇంటర్నేషనల్ మీట్‌లో 100 మీటర్లను 10.18 సెకన్లలో పూర్తి చేసి జాతీయ రికార్డు బద్దలుకొట్టాడు. 200 మీటర్లలోనూ రికార్డు నెలకొల్పి వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించిన తొలి భారత స్ప్రింటర్‌గా చరిత్ర సృష్టించాడు.

## శ్రీలంక క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం

టీ20 ప్రపంచ కప్ 2026కి సమయం దగ్గర పడుతుంది. ఫిబ్రవరి 7 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. దీనికి భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీలంక క్రికెట్ బోర్డు ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ మాజీ స్టార్ పేసర్ లసిత్ మలింగను కోచింగ్ స్టాఫ్‌లో భాగం చేసింది. అతడు డిసెంబర్ 15 నుంచి జనవరి 25 వరకు లంక జట్టుకు కన్సల్టెంట్ పేస్-బౌలింగ్ కోచ్‌గా వ్యవహరిస్తాడు. టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని ఎంతో అనుభవం ఉన్న మలింగ సేవలను ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు పేర్కొంది. డెత్ ఓవర్లలో బౌలింగ్ ఎలా ఉండాలి.. పదునైన బంతులతో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లకు ఎలా కళ్లెం వేయాలి? అనే తదితర అంశాల్లో మలింగ తమ పేసర్లకు మెలకువలు నేర్పిస్తాడని ఒక ప్రకటనలో తెలిపింది. మలింగ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లకు బౌలింగ్ కోచ్‌గా పని చేసిన విషయం తెలిసిందే. 2014లో టీ20 ప్రపంచ కప్ గెలిచిన శ్రీలంక.. గత మూడు ఎడిషన్లలో నాకౌట్ దశకు కూడా చేరుకోలేకపోయింది. రానున్న ప్రపంచ కప్‌లో లంక గ్రూప్ దశలో ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్, జింబాబ్వేతో తలపడనుంది.



## కోమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్



◆ ఆరోగ్య పరిస్థితి తీవ్ర విషమం

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామిన్ మార్టిన్(54) కోమాలోకి వెళ్లినట్లు వైద్యులు ప్రకటించారు. డిసెంబర్ 26న అనారోగ్యంతో బ్రిస్బేన్‌లోని ఆసుపత్రిలో చేరగా.. ప్రస్తుతం ఆరోగ్యం విషమంగా ఉందని తెలిపారు. మార్టిన్ మెనింజైటిస్ అనే వ్యాధితో బాధపడుతున్నారని వెల్లడించారు. ఇది మెదడు వాపుకు కారణం అవుతున్నట్లు తెలుస్తోంది. ఆయన ఆరోగ్య పరిస్థితిపై పలువురు క్రికెటర్లు స్పందిస్తూ.. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. మార్టిన్ ఇలా అవ్వడంపై బాధను వ్యక్తం చేస్తున్నారు. డార్విన్‌లో పుట్టిన మార్టిన్.. ఆస్ట్రేలియా తరఫున 67 టెస్టులు ఆడి 4,406 పరుగులు చేశారు. 21 ఏళ్ల వయసులో 1992-93లో వెస్టిండీస్‌తో జరిగిన స్వదేశీ సిరీస్‌లో డీన్ జోన్స్ స్థానంలో మార్టిన్ టెస్టుల్లో అరంగేట్రం చేశారు. 23 ఏళ్లకు వెస్టర్న్ ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించారు. అతని 13 టెస్ట్ సెంచరీలలో 2005లో న్యూజిలాండ్‌పై సాధించిన 165 పరుగులు అత్యధికం. మార్టిన్ 2006-07 యాషెస్ సిరీస్‌లో అడిలైడ్ ఓవల్‌లో తన చివరి టెస్ట్ ఆడి, అనంతరం కామెంటరీ రంగంలోకి మారారు. 208 వన్డేల్లో 5,346 పరుగులు సాధించాడు. ఆస్ట్రేలియా 1999, 2003 ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. 2003 ఫైనల్‌లో భారత్‌పై విరిగిన వేలితో అజేయంగా 88 పరుగులు చేశాడు. అంతేకాకుండా, 2006 ఛాంపియన్స్ ట్రోఫీ విజేత జట్టులో కూడా మార్టిన్ కీలక సభ్యుడిగా ఉన్నాడు.

### జట్టులోకి షమీ రీఎంట్రీ..!

టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ.. చాలాకాలంగా జట్టులో అందుబాటులో లేదు. చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో కనిపించాడు. టీ20 ప్రపంచ కప్ 2026కి ముందు టీమిండియా.. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఇది జనవరి 11 నుంచి స్వదేశంలోనే ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు షమీని సెలక్టర్లు ఎంపిక చేసే అవకాశముందని సమాచారం.

## సర్ఫరాజ్ ఖాన్ భారీ శతకం

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా జైపూర్ వేదికగా ముంబయి, గోవా జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచిన గోవా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముంబై మొదట బ్యాటింగ్ చేసి భారీ స్కోర్ సాధించింది. సర్ఫరాజ్ ఖాన్(157) భారీ శతకాన్ని నమోదు చేశాడు. 75 బంతుల్లో ఏకంగా 9 ఫోర్లు, 14 సిక్సులు బాదాడు. నిర్ణీత 50 ఓవర్లలో ముంబై 8 వికెట్ల నష్టానికి 444 పరుగుల భారీ స్కోరు సాధించింది. ప్రత్యర్థి గోవా జట్టుకు 445 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ముంబై బ్యాటర్లలో యశస్వి జైస్వాల్(46) హాఫ్ సెంచరీని మిస్ చేసుకున్నాడు. సర్ఫరాజ్ ఖాన్ సోదరుడు ముషీర్ ఖాన్(60), వికెట్ కీపర్ హార్దిక్ టమోర్(53) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు. అంగ్‌క్రిష్ రఘువంశీ (11), సిద్దేశ్ లాడ్ (17), కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ (27), ములానీ(22) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. తనుష్(23), తుషార్ దేశ్‌పాండే(7) నాటౌట్‌గా నిలిచాడు. ముఖ్యంగా సర్ఫరాజ్ ఖాన్ ఆది నుంచి చెలరేగి ఆడాడు. సర్ఫరాజ్ భారీ శతకంతోనే ముంబై ఈ భారీ స్కోరును సాధించిందనడంలో సందేహం లేదు. గోవా బౌలర్లు పూర్తిగా తడబడ్డారు. దర్శన్ మిసాల్ 3, లలిత్ యాదవ్, వాసుకి కౌశిక్ తలో రెండు, దీప్రాజ్ ఒక వికెట్ తీసుకున్నారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ దారుణంగా విఫలమయ్యాడు. 8 ఓవర్లు వేసిన అర్జున్.. 78 పరుగులు సమర్పించుకుని ఒక్క వికెట్ కూడా తీసుకోలేకపోయాడు.




## ఫ్రెండ్స్‌లా కూడా మాట్లాడుకోవద్దా?

**- సూర్యపై చేసిన వ్యాఖ్యలపై నటి క్లారిటీ**

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌పై బాలీవుడ్ నటి ఖుషీ ముఖర్జీ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సూర్య తనకు పదే పదే మెసేజ్ చేసేవాడంటూ ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. అయితే ఆ వ్యాఖ్యలపై తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో ఖుషీ వివరణ ఇచ్చుకుంది. క్రికెటర్ సూర్య ఫ్రెండ్లీగానే మెసేజ్ చేసేవాడని, తమ మధ్య ఇతర రిలేషన్స్ ఏవీ లేవని స్పష్టత ఇచ్చింది.

**అసలేమైందంటే..?**

మీరు ఏ క్రికెటర్‌తో అయినా డేటింగ్ చేయాలనుకుంటున్నారా? అని ఓ మీడియా ఈవెంట్‌లో ఖుషీకి ప్రశ్నకి ఎదురైంది. దానికి ఆమె సమాధానమిస్తూ.. 'నేను ఏ క్రికెటర్‌తో డేటింగ్ చేయాలని అనుకోవడం లేదు. అయితే సూర్య కుమార్ యాదవ్ మాత్రం గతంలో నాకు తరచూ మెసేజ్‌లు చేసేవాడు. ఇప్పుడు మేం కాంటాక్ట్‌లో లేము. నన్ను ఎవరితోనూ లింక్ చేసి మాట్లాడటం నాకు నచ్చదు' అని తెలిపింది. దీంతో ఈ వ్యాఖ్యలు తెగ వైరల్ అయ్యాయి. ఆమెదంతా పబ్లిసిటీ స్టంట్ అంటూ నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఆమె వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. 'మా మధ్య ఏమీ లేదు. స్నేహితుల్లా కూడా మేం మాట్లాడుకోవద్దా? కేవలం మేం స్నేహితులం మాత్రమే. ఆ సమయంలో తను ఓ మ్యాచ్ ఓడిపోయాడు. అది నన్ను ఎంతో బాధించింది. అప్పుడే మెసేజ్‌లు చేసుకున్నాం. అంతకి మించి ఏమీ లేదు. అతడు నాకు మంచి స్నేహితుడు మాత్రమే' అని స్పందించింది. ఇదిలా ఉంటే.. టీ20 వరల్డ్ కప్ 2026 ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది. ఈ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తోన్న సూర్యను వరుస వైఫల్యాలు ఇబ్బంది పెడుతున్నాయి.

